ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 04-01- 2025 | సంపుటి: 15 , సంచిక: 276, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

ఆర్ఆర్ఆర్‌కు భూ సేకరణ

త్వరగా పూర్తి చేయాలి

రైతులకు మెరుగైన పరిహారం అందేలా చూడాలి

పంట పొలాలకు సులువుగా చేరేలా ఎన్‌హెచ్‌ల్లో అండర్‌పాస్‌లు నిర్మించాలి

ఆర్ అండ్ బీ, అటవీ శాఖ సమన్వయంతో ముందుకు సాగాలి

మూడేళ్లలో హ్యామ్‌లో రహదారుల నిర్మాణం పూర్తి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి): ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి భూ సేకరణను త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రైతులకు పరిహారం నిర్ణయించే విషయంలో ఉదారంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఆర్బిట్రేటర్లుగా ఉన్న జిల్లా కలెక్టర్లు వీలైనంత ఎక్కువ మొత్తంలో రైతులకు పరిహారం అందేలా చూడాలన్నారు. ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారుల భూ సేకరణ, పరిహారం, హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటి మోడల్) విధానంలో రహదారుల నిర్మాణం, రేడియల్ రోడ్ల నిర్మాణాలపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. భూ సేకరణ సమయంలో స్థానిక ప్రజా ప్రతినిధులతోనూ చర్చించాలని, తరచూ రైతులతో సమావేశమై.. ఆయా రహదారుల నిర్మాణాలతో కలిగే ప్రయోజనాలను

తరువాయి 2వ పేజీలో...

దశాబ్దాల సమస్యకు త్వరలో

శాశ్వత పరిష్కారం

జూలై 15 లోగా మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి కావలసిందే

- రిటైనింగ్ వాల్ భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి
- ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఏడు రోజులలో నివేదిక అందించాలి
- రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి): దశాబ్దాల నుండి ఖమ్మం పాలేరు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు మరో ఏడు నెలల్లోగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ నదీ తీరం వెంబడి రూ.690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్‌వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై 15 వ తేదీలోగా ఎట్టి పరిస్థితులలోనూ పనులను పూర్తి చేసి తీరాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రివర్యులు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం



మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ

తరువాయి 2వ పేజీలో...

గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణ

2030 నాటికి 2 వేల మెగావాట్లే టార్గెట్

క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ పరిశోధనలకు ప్రాధాన్యం

టెక్నాలజీ, శాస్త్రీయ ఆవిష్కరణల్లో రాష్ట్రాన్ని టాప్‌లో నిలుపుతాం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

సంగారెడ్డి, జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి): తెలంగాణలో 2030 నాటికి రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్స్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండ్రోజుల వర్క్‌షాప్ కార్యక్రమంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. దేశ ప్రగతిలో ఐఐటీలది కీలక పాత్రని, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఈ ఆధునిక దేవాలయాలైన ఐఐటీలకి అంకురార్పణ చేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్ర బిందువని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఫ్లోటింగ్ సోలార్‌పై పెట్టుబడులు పెడుతామని, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణను మారుస్తామని ఆయన చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సంగారెడ్డికి ఐఐటీ వచ్చిందని భట్టి గుర్తు చేశారు. వైఎస్ రాజకీయ నేతే కాదు.. విజన్ ఉన్న గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు.

ఫార్ములా ఈ కార్ రేసు కేసులో అధికారులకు

మళ్లీ ఈడీ పిలుపు

ఈనెల 8, 9 వ తేదీల్లో బీఎల్ఎన్‌రెడ్డి, అరవింద్‌కుమార్ లకు విచారణకు రావాల్సిందిగా ఈడీ పిలుపు

హైదరాబాద్, జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి): ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ విచారణ నిమిత్తం అధికారులకు మళ్లీ పిలుపునిచ్చింది. ఈనెల 8, 9 వ తేదీల్లో బీఎల్ఎన్‌రెడ్డి, అరవింద్‌కుమార్ లకు రావాల్సిందిగా పిలిచింది. అయితే తమకు కొంత సమయం కావాలని, రెండు, మూడు వారాలపాటు సమయం కావాలని అధికారులు కోరారు. దీంతో ఈనెల 8, 9 తేదీల్లో తప్పకుండా హాజరుకావాలని ఈడీ నోటీసులు పంపింది. కాగా ఫార్ములా ఈ కారు రేసు కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి గురువారం ఈడీ విచారణకు హాజరు కాలేదు. తనకు కొంత సమయం కావాలని ఆయన ఈ మెయిల్ ద్వారా ఈడీ అధికారులను కోరారు. దీనికి వారు సానకూలంగా స్పం దించి.. మరోసారి పిలుస్తామని జవాబు ఇచ్చారు. శుక్రవారం విచారణకు హాజరు కావాల్సిన సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ కూడా తాను రాలేనని, మరో తేదీ ఇవ్వాలని కోరారు. దీంతో ఆయనను కూడా మరో రోజు విచారణకు పిలుస్తామని అధికారులు తెలిపారు. ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారంలో ఏసీబీ కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్‌లో ఉంది. ఆ తీర్పు వచ్చిన తర్వాత విచారణకు హాజరయ్యే విషయంపై నిర్ణయం తీసుకోవాలని బీఎల్ఎన్ రెడ్డి, అరవింద్ కుమార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. కేటీఆర్‌ను ఈ నెల 7న హాజరు కావాలని ఈడీ ఇప్పటికే సమన్లు జారీ చేసింది. హైకోర్టు తీర్పు తర్వాతే... కేటీఆర్ విచారణకు హాజరవుతారా లేదా అనే విషయం తేలే అవకాశం ఉంది. కాగా హైదరాబాద్ ఫార్ములా ఈ కారు రేసు కేసు సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఒక వైపు ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా, మరోవైపు ఈడీ విచారణకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ హయాంలో హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్‌గా పని చేసిన బీఎల్ఎన్ రెడ్డిని విచారణకు పిలిచింది. అయితే, బీఎల్ఎన్ రెడ్డి ఈడి విచారణకు దుమ్మా కొట్టారు. విచారణకు రావడానికి తనకి మరింత సమయం కావాలని కోరుతూ ఈ కేసును దర్యాప్తు చేస్తున్న జాయింట్ డైరెక్టర్ కు మెయిల్ చేశారు. కాగా, ఈ వ్యవహారంలో ఆయా శాఖల ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించి.. నగదు బదిలీలో అవకతవకలు నిర్ధారణకు వచ్చిన ఏసీబీ ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డి పేరును చేర్చింది. ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నేపథ్యంలో మాజీ మంత్రి కేటీఆర్ వెంటనే హైకోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కేసును క్వాష్ చేయాలంటూ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి కేటీఆర్‌కు స్వల్ప ఊరట లభించింది. తీర్పు ఇచ్చే వరకు ఎలాంటి అరెస్ట్ చేయవద్దంటూ తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

అలు అరున్‌కు బెయిల్..

- కేసును ప్రభావితం చేసే విధంగా బహిరంగంగా ఎలాంటి కామెంట్స్ చేయొద్దు
- అల్లు అర్జున్‌కు సూచించిన న్యాయస్థానం

- రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన నాంపల్లి కోర్టు

హైదరాబాద్, జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి): సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన కేసులో హీరో అల్లు అర్జున్‌కు భారీ ఊరట లభించింది. ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరైంది. నాంపల్లి కోర్టు శుక్రవారం నాడు ఈ మేరకు తీర్పునిచ్చింది. అల్లు అర్జున్ న్యాయవాది వాదనలను ఏకీభవించిన న్యాయస్థానం.. ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్‌పై %దీచీూ% యాక్ట్ 105 వర్తించదని ఆయన తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో అల్లు అర్జున్ ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ కారణం కాదని వాదించారు. సంఘటన జరిగిన ప్రాంతానికి, అల్లు అర్జున్ వచ్చిన ప్రాంతానికి 30 మీటర్లు దూరం ఉందని కోర్టుకు వివరించారు న్యాయవాది. అయితే, అల్లు

అర్జున్ రావడం వలనే తోపులాట జరిగి, తొక్కిసలాట జరిగిందని పోలీసుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు.

తరువాయి 2వ పేజీలో...

కలం కౌంటర్



కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను

అమలు చేయాల్సిందే..

రానున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలి : ఎమ్మెల్సీ కవిత డిమాండ్..

హైదరాబాద్, జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి): కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె కోరారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్‌లో నిర్వహించిన బీసీ సంఘాల మహాసభలో ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే సతీమణి సావిత్రిబాయి పూలే 194వ జన్మదినమని, దేశంలోని ఆడబిడ్డలందరికీ నేడు పండగ దినమని కవిత చెప్పారు. సావిత్రబాయి పూలే పులి బిడ్డ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. "సావిత్రిబాయిపూలే ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. చరిత్ర తెలుసుకున్న

తరువాయి 2వ పేజీలో...

ఆర్ఆర్ఆర్‌కు భూ సేకరణ

త్వరగా పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

వివరించడం ద్వారా భూ సేకరణను వేగవంతం చేయొచ్చని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆర్ఆర్ఆర్ (దక్షిణ)కు ఎన్‌హెచ్ఏఐ సూత్రప్రాయ ఆమోదం తెలిపినందున... హెచ్ఎండీఏతో అలైన్‌మెంట్ చేయించాలని సూచించారు. హైదరాబాద్‌ను కలిపే 11 రహదారులకు ఆటంకం లేకుండా రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సీఎం అన్నారు. రేడియల్ రోడ్లకు సంబంధించి ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండడం, పారిశ్రామికాభివృద్ధికి అనుకూలంగా ఉండడంతో పాటు అవుటర్ రింగు రోడ్డు, ఆర్ఆర్ఆర్ అనుసంధానంలో ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ఖమ్మం మీదుగా సాగే నాగ్‌పూర్-విజయవాడ (ఎన్‌హెచ్-163జీ) రహదారి, ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల రహదారి (ఎన్‌హెచ్-63), జగిత్యాల-కరీంనగర్ (ఎన్‌హెచ్ 563) రహదారుల నిర్మాణంతో పాటు వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల (ఎల్‌డబ్ల్యూఎఫ్) రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, అటవీ అనుమతుల్లో అడ్డంకుల తొలగింపునకు సీఎం రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రజలకు ఉపయోగపడే రహదారుల నిర్మాణంలో అటవీ శాఖ ఎందుకు కొర్రీలు పెడుతోందని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు (పీసీసీఎఫ్) డోబ్రియల్‌ను సీఎం ప్రశ్నించారు. గతంలో కొన్ని నిబంధనలు పాటించకపోవడంతో సమస్యలు ఉన్నాయని పీసీసీఎఫ్ బదులిచ్చారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను ఇక్కడే పరిష్కరిస్తామని, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే వెంటనే నివేదిక రూపంలో సమర్పించాలని సీఎం ఆదేశించారు. ఆర్ అండ్ బీ, అటవీ శాఖ నుంచి ఒక్కో అధికారిని ప్రత్యేకంగా ఈ సమస్యల పరిష్కారానికి కేటాయించాలని సీఎం సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారితో పది రోజులకోసారి సమీక్షించి త్వరగా క్లియరెన్స్ వచ్చేలా చూడాలని, ఇక్కడ కాకపోతే ఆర్ అండ్ బీ, అటవీ శాఖ మంత్రులు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రి, అధికారులతో సమావేశమై అనుమతులు సాధించాలని సీఎం సూచించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అండర్ పాస్‌ల నిర్మాణాన్ని విస్మరిస్తుండడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆ సమస్య ఎదురుకాకుండా నిర్మాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. రైతులు కిలోమీటర్ల కొద్ది దూరం వెళ్లి తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా చూడాలని సీఎం సూచించారు.

హ్యామ్ విధానంలో...

రాష్ట్రంలో హ్యామ్ విధానంలో ఆర్ అండ్ బీ పరిధిలో 12 వేల కిలోమీటర్లు, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 17,700 కిలోమీటర్లు రహదారులు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ రహదారుల నిర్మాణానికి సంబంధించి పాత జిల్లాలను యూనిట్‌గా తీసుకోవాలని సూచించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ అనే తేడా లేకుండా ఒకే రకమైన నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇందుకు సంబంధించి కన్సల్టెన్సీల నియామకం, డీపీఆర్‌ల తయారీ... రహదారుల నిర్మాణం విషయంలో క్రియాశీలకంగా వ్యవహరించాలని అధికారులను సీఎం ఆదేశించారు. మూడేళ్లలో ఈ రహదారుల నిర్మాణం పూర్తికావాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు చేపట్టాలని, కూలిన వంతెలను వెంటనే నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రహదారుల నిర్మాణం, మరమ్మతులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు వెంటనే విడుదల చేసి, కేంద్రం నుంచి రావాల్సిన మ్యాచింగ్ గ్రాంట్‌ను పొందాలని ఆర్థిక శాఖ అధికారులకు సీఎం సూచించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, జి.చంద్రశేఖర్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు షానవాజ్ ఖాసీం, మాణిక్ రాజ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాల్సిందే..

మొదటి పేజీ తరువాయి...

వాళ్లే భవిష్యత్తు నిర్మాణం చేస్తారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో బీసీలకు ఏం జరిగిందో ఒక్కసారి ఆలోచించాలి. చాలా మంది కులం లేదని, కులరహిత సమాజం నిర్మిస్తామని గొప్పగొప్ప మాటలు చెప్తారు. కానీ, భారతదేశంలో కులాలు ఉన్నాయి. ప్రతి ఒక్కరూ కులాల ఆధారంగానే జీవిస్తున్నారు. అందుకే ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం రాసిన పెద్దలు కొన్ని హక్కులు కల్పించారు. రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్‌కు దేశ ప్రజలందరూ చేతిలెత్తి మ్మెక్కాలి. ఆయన హక్కులు కల్పించకపోతే ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికీ ఎటువంటి ఫలాలు దక్కేవి కాదు. అలాగే బీసీలోని అన్ని కులాలకు రాజ్యాంగంలో రక్షణ కల్పిస్తే బాగుండేది. 1953లో అప్పటి ప్రధాని నెహ్రూ బీసీలపై అధ్యయనం చేయడానికి కాకా కాలేల్కర్ కమిషన్ వేశారు. పాపం ఆ పెద్దమనిషి రెండేళ్లు శ్రమించి రిపోర్టు ఇస్తే నెహ్రూ దాన్ని తిరస్కరించారు. ఇది చరిత్ర, కాదనలేని వాస్తవం. ఇందిరమ్మ రాజ్యమని ఇవాళ గొప్పలు చెప్తున్నారు. ఆమె హయాంలోనూ మండల్ కమిషన్ రిపోర్టును పదేళ్లపాటు బీరువాలో పెట్టారు. మండల్ కమిషన్ రిపోర్టును వీపీ సింగ్ అమలు చేస్తే ఆయన ప్రభుత్వాన్ని కూలగొట్టారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛినం అవుతుందని ఆనాడు రాజీవ్ గాంధీ చెప్పలేదా?. బీసీల కోసం పోరాడే మమ్మల్ని మీకు ఇప్పుడు బీసీలు గుర్తుకు వచ్చారా? అని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ద్రోహం చేసిందని" ఆమె మండిపడ్డారు.

అల్లు అర్జున్‌కు బెయిల్..

మొదటి పేజీ తరువాయి...

అల్లు అర్జున్ రాకపోతే ఈ సంఘటన జరిగి ఉండేది కాదున్నారు పీపీ. అల్లు అర్జున్ పలుకుబడి ఉన్న వ్యక్తి అని.. అతనికి బెయిల్ మంజూరు చేస్తే కేసు విచారణపై ప్రభావం చూపేఅవకాశం ఉందని పీపీ వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న నాంపల్లి కోర్టు ధర్మాసనం.. అల్లుఅర్జున్‌కు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. రూ. 50 వేలు, రెండు పూచికత్తులపై ఈ బెయిల్ మంజూరు చేసింది. కాగా, ప్రస్తుత అల్లు అర్జున్ మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు.

కోర్టు విధించిన షరతులివే..

అల్లు అర్జున్‌కు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం.. కొన్ని షరతులు విధించింది. తొలుత అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేస్తూ రూ. 50 వేలు, రెండు షూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. సాక్షులను ఏ విధంగానూ ప్రభావితం చేయొద్దని సూచించింది. కేసును ప్రభావితం చేసే విధంగా బహిరంగంగా ఎలాంటి కామెంట్స్ చేయొద్దని న్యాయస్థానం స్పష్టం చేసింది.

ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీసుల ముందు వ్యక్తిగతంగా విచారణ హాజరు కావాలని షరతు విధించింది. డిసెంబర్ 4వ తేదీన పుష్ప 2 ప్రీమియర్ షో విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్దకు హీరో అల్లు అర్జున్, ఆయన కుటుంబ సభ్యులు, నటి రష్మిక మందన, ఇతర చిత్ర బృందం వచ్చారు. ఈ క్రమంలో వీరిని చూసేందుకు థియేటర్ వద్దకు భారీగా అభిమానులు తరలి వచ్చారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో రేవతి చనిపోగా.. ఆమె కుమారుడు తీవ్ర గాయాలపాలై ఇప్పటికీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనమైంది. చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. అల్లు అర్జున్ సహా 18 మందిపై కేసు నమోదు చేశారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసి ఒక రోజు జైల్లో కూడా ఉంచారు. కోర్టుకు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి బయటకు వచ్చాడు. ఇప్పుడు రెగ్యులర్ బెయిల్ కోసం అల్లు అర్జున్ పిటిషన్ వేయగా.. కోర్టు మంజూరు చేసింది.

దశాబ్దాల సమస్యకు త్వరలో

శాశ్వత పరిష్కారం

మొదటి పేజీ తరువాయి...

రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి 234 ఎకరాల భూమి అవసరం ఉండగా 64 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉండగా 170 ఎకరాలు పట్టా భూములు ఉన్నాయని వెంటనే ఈ భూములను సేకరించడానికి యజమానులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన భూసేకరణ జరపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో మున్నేరు వాగు పొంగి పొర్లడం వల్ల ఖమ్మం, పాలేరు నియోజకవర్గం ప్రజలు తరచూ వరద సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇటువంటి పరిస్థితిని నియంత్రించడానికి రిటర్నింగ్ వాల్ నిర్మాణం ఒకటే పరిష్కారం అని అన్నారు. రిటైనింగ్ వాల్ డిజైన్ చేసే సమయంలో చెక్ డ్యాం ప్రవాహం పరిగణలోకి తీసుకున్నారా, నగరంలోని క్యాచ్ మెంట్ ఏరియా నుంచి వచ్చే వరద అంచనా ఎంత వంటి వివరాలను ఈ సందర్భంగా మంత్రి గారు ఆరా తీశారు. ప్రతి నెల రెండు రోజులు ఈ పనులను తనిఖీ చేయడం జరుగుతుందని, ప్రతి రోజూ ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఫీల్డ్ లెవల్లో ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు పనుల పురోగతి వివరాలు వాట్సాప్ లో అప్ డేట్ చేయాలని అన్నారు. మున్నేరు నది ఎఫ్.ఎస్.టి. వివరాలు తెలుసుకున్న మంత్రి, గత సెప్టెంబర్ లో వచ్చిన విధంగా భారీ వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే రెండు రోజులలో పూర్తి చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ కు తెలిపారు. ఎన్.ఎస్.పి. సంబంధించిన భూములు, ఖమ్మం అర్బన్ లోని భూములు ఎంత సేకరించాలి, దానికి నిర్దేశించుకున్న ప్రణాళిక ఇటువంటి పూర్తి వివరాలు నివేదికలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు. మున్నేరు నది బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాల వివరాలు, ఖమ్మం అర్బన్ పరిధిలో ప్రభుత్వ భూములలో జరిగిన ఆక్రమణలకు సంబంధించి వారం రోజులలో పూర్తి నివేదిక అందించాలని రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించారు. భూ సేకరణ కోసం సంబంధిత రైతులతో సంప్రదింపులు జరిపేందుకు నిపుణుల కమిటీ నియమించుకోవాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చూడాలని అన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వేలో ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములుగా క్రింది స్థాయి సిబ్బంది ఎక్కడైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడ ఎటువంటి అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో మున్నేరు నది వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, నిధులపై ప్రణాళిక తయారు చేశామని అన్నారు. గతంలో ఎన్నడు మున్నేరు నది వద్ద లక్షా 70 వేల క్యూసెక్కుల మించి వరద రాలేదని, సెప్టెంబర్ 2024 లో మాత్రం 3 లక్షల 12 వేల క్యూసెక్కులకు పైగా వరద వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని 3 లక్షల 50 వేల క్యూసెక్కుల ప్రవాహం సామర్థ్యం, 15 మీటర్ల ఎత్తు , 6 మీటర్ల వెడల్పుతో రూరల్, అర్బన్ ప్రాంతంలో 8.5 కిలోమీటర్ల చొప్పున 17 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ కొరకు శాస్త్రీయంగా తయారు చేశామని అన్నారు. రిటైనింగ్ వాల్ సంబంధించి 234 ఎకరాల 20 గుంటల భూసేకరణలో ప్రభుత్వ భూమి 60 ఎకరాలు 31 గుంటలు ఉందని, ప్రైవేట్ భూముల 173 ఎకరాల 29 గుంటల భూమి ఉందని, 28 నిర్మాణాలు తొలగించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

2 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

- జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృత పర్యటన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 03

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిహొభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన సందర్భంగా సుజాతనగర్ మండలంలోనిహొ వేపలగడ్డ గ్రామం నుండి బృందావనం వరకు ఆర్%డ%బి నిధులతో 2 కోట్ల వ్యయంతో మూడు కిలోమీటర్ల వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో ముందు ఉంది అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి ఉందని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు. అనంతరం కొత్తగూడెం శ్రీ రామచంద్ర కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి మూడో తారీఖున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం లో భాగంగా 657 కోట్ల రూపాయలు ఖర్చుతో అన్నిహొ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించామన్నారు. గత ప్రభుత్వం హాస్టల్ పిల్లలకు ఇవ్వని మౌలిక వసతులు మా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హాస్టల్స్ లో 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. జిల్లా లో రామవరం ప్రాంతంలో ఎయిర్పోర్ట్ ఏర్పాటు కోసం కృషి చేస్తానన్నారు. అందుకోసం కొత్తగూడెం రుద్రంపూర్ ప్రాంతంలోని సింగరేణి, అటవీ, ప్రవేట్ భూములను ఏర్పాటు చేసుకొని రాబోవు ఆరు నెలల్లో కొత్తగూడెంలోహొ ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేస్తాం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం సాధించుకొని ప్రతి ఆడబిడ్డకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట ఏయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ హాస్టల్లో చదువుకున్న పేద విద్యార్థులకు కనీసం భోజనం పెట్టలేని పరిస్థితి అన్నారు. ఈనాడు ఇందిరమ్మ రాజ్యంలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.

జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి కలెక్టర్ ప్రత్యేక చొరవ...

జిల్లాలో విస్తృతంగా పర్యాటక రంగం అభివృద్ధి చేయాలనే ప్రత్యేక ఆలోచనలతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చొరవతో ఈ ఏరు పండగనుహొ రూపొందించడం జరిగిందన్నారు. ఈ పండుగను జనవరి 9న వైకుంఠ ఏకాదశి శుభదినం సందర్భంగా మరియు ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ప్రారంభం సందర్భంగా నిర్వహిస్తున్నారు. ఏరు అనేది ఈ జిల్లాలో మాట్లాడే గిరిజన భాషలో "నీరు" అని అర్థం. ఈ పేరు గోదావరి నది మరియు ఘాట్ల చుట్టూ నిర్వహించే వేడుకలను ప్రతిబింబించేందుకు ఎంపిక చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆలోచనలో భాగంగా, ఈ పండుగ భద్రాచలం కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం ఆలయం, గోదావరి నది మరియు బోటింగ్, కనకగిరి శిఖరం, గిరిజన గ్రామ అనుభవం, కిన్నెరసాని డ్యామ్ మరియు జింకల పార్కు వంటి పర్యాటక ప్రదేశాలపై దృష్టిని సారించేందుకు ప్రత్యేకంగా ఉంటుందన్నారు.

అనంతరం పాల్వంచ మండలం రెడ్డిగూడెం గ్రామంలో 1 కోటి 70లక్షల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి కు మంత్రి శంకుస్థాపన చేశారు. పాల్వంచ బైపాస్ రోడ్డుకు కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి సీతారాంపట్నం నుండి పాండురంగాపురం గ్రామం వరకు 10 కోట్ల రూపాయల వ్యయంతో పాండురంగాపురం బ్రిడ్జి వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,ఐటీడీఏ పీవో రాహుల్ మరియు ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తుల ద్వారానే ఎంతోమందికి జీవనోపాధి

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ - యూపీఏ ప్రభుత్వ హయాంలో తెచ్చిన 2013 చట్టాన్ని ఎందుకు అమలు చేయడం లేదు



పెద్దపల్లి,జనవరి 03:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వ హయాంలో ప్రవేశ పెట్టిన 2013చట్టం ఇక్కడ ఎందుకు అమలు కావడం లేదో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్,కన్నాల గ్రామాల సొసైటీల పరిధిలోని ఈత చెట్లను ఎన్‌టీపీసీ యాజమాన్యం అక్రమంగా తొలగించడాన్ని నిరసిస్తూ గీతకార్మికుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన వంట-వార్పు కార్యక్రమంలో పుట్ట మధు పాల్గొని మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు 2013చట్టం గురించి గొప్పగా చెప్పుకుంటున్నారని,యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టం ప్రజలకు అనుకూలమైన చట్టమని చెప్తున్నారన్నారు. ఈ చట్టంతో ప్రజల జీవితాలు మారుతాయని,ఎక్కడ ఫ్యాక్టరీ పెట్టినా,ప్రాజెక్టులు కట్టినా ముందుగా అక్కడి ప్రజల జీవితాలను బాగు చేయాలని చట్టంలో ఉందని చెప్పిన కాంగ్రెస్ నాయకులకు ఇక్కడ జీవనోపాధి అయిన ఈత చెట్లను తొలగించడం కనబడటం లేదా అని అన్నారు. యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టి 2013 చట్టం ఇక్కడ అమలు కాకపోతే ముందుండి పోరాటం చేయాల్సింది కాంగ్రెస్ నాయకులే కదా అని ఆయన అన్నారు. కానీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది గడుస్తున్నా ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని మివర్శించారు. ఏడాది వరకు ఏదో మార్పు తీసుకువస్తారని,ప్రజా పాలన అందిస్తారని వేచి చూశామని,కానీ ఏడాది కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం జరుగలేదని ఆయన విమర్శించారు. రాణాపూర్ లాంటి గ్రామాల్లో ఇప్పటి వరకు సర్ధార్ సర్వాయి పాపన్న అంటే ఎవరో తెలియని దుస్తితి ఏర్పడిందంటే అది పాలకుల వైఫల్యం కాదా అని ఆయన అన్నారు. పదేళ్ల కాలంలో తాను మహనీయుల చరిత్రను చాటి చెప్పాలనే ప్రయత్నాలు చేశానని,మహనీయుల గురించి తెలిస్తేనే చైతన్యం వస్తుందని తపన పడినట్లు ఆయన తెలిపారు. ఆనాటి నుంచి నేటి వరకు బీసీ,ఎస్సీ మహనీయులను పాలకులు గుర్తిస్తలేరని,కానీ విదేశాల్లో మాత్రం గుర్తింపు ఇస్తున్నారని ఆయన వివరించారు. ఎనిమిది రోజులుగా గీత కార్మికులు నిరసన దీక్ష చేస్తుంటే స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పాలకుల వైఫల్యం,నిర్లక్ష్యం మూలంగానే లగచర్ల ఘటన జరిగిందని,అలాంటి ఘటన పునరావృతం కాకముందే జిల్లా కలెక్టర్,ఎన్‌టీపీసీ జీఎంలు ఇక్కడకు వచ్చి ప్రజల సమక్షంలో హామీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగం ప్రకారం అందరికి హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని,ఈ క్రమంలో జీవనోపాధి అయిన ఈత చెట్లను తొలగిస్తే వాటికి పరిహరం చెల్లించాల్సిన బాధ్యత కూడా ఉంటుందని,ఆ దిశగా ప్రభుత్వం,ఎన్‌టీపీసీ యాజమాన్యం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,గౌడ సంఘం నాయకులు,గీత కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా నిర్వహించిన సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

పాలేరు జనవరి 03 (ప్రజా కలం న్యూస్)

ఖమ్మం రూరల్ మండల పరిధిలోని పొన్నెకల్ లోని శుక్రవారం శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ నందు భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయుని శ్రీమతి సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . దీనికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితమైనటువంటి పరిస్థితి నుంచి అన్ని రంగాలలో భాగస్వామ్యం అవ్వడానికి సావిత్రిబాయి పూలే ప్రారంభించిన మహిళలకు విద్య అనే కార్యక్రమం సాధ్యమైంది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినం ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ గా జరుపుకోవడం సంతోషం గా ఉంది అన్నారు. కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ ఈ సమాజంలో ఎన్ని అవమానాలుఎదురైనా కాని మడమ తిప్పకుండ కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యనందించారు. ఇలా 1848 లోనే తన భర్త పూలే తో కలిసి విద్యాబిఉద్యమం ప్రారంభించిన దేశంలొ మ్మెదటి మహిళ ఉపాధ్యాయురాలు మరియు ప్రదానోపాధ్యాయురాలు ఈ ధీరవనితనే అన్నారు. అ స్ఫూర్తినే ప్రస్తుత మహిలలోకం అలవార్చుకోవాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ మహిళలలో కుటుంబం పట్ల సమాజం పట్ల సరైన దృక్పథాన్ని అలవర్చుకొని తాము అభివృద్ధి చెందుతూ తమ కుటుంబాన్ని అభివృద్ధి చెందేలా ప్రయత్నిస్తూ సమాజానికి దోహదపడటానికి జ్యోతిబాపూలే అందించిన మహిళలకు విద్య ద్వారానే సాధ్యమైంది . సావిత్రిబాయి పూలే మహాత్మ జ్యోతిబాపూలే వారు ఎంతో కష్టనష్టాలకు ఎదుర్కొని సమాజంలో మహిళలకు విద్య అందించాలని తపనతో వారు ప్రదర్శించిన ధైర్యసహసాల వల్ల ఈరోజు ప్రతి మహిళ సగర్వంగా బ్రతకడానికి దోహదం చేసింది అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ మహిళలందరినీ విజ్ఞానవంతులను చేయడానికి సావిత్రిబాయి పూలే గారు అవిశ్రాంతంగా పోరాడారు, వాటి ప్రతిఫలాలనే మనం ఇప్పుడు అనుభవిస్తున్నాం దానికి ఉదాహరణగా శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు శ్రీమతి శ్రీవిద్య, శ్రీమతి సాయి గీతికలను తెలుపవచ్చు అన్నారు. కళాశాల అభివృద్ధికి వారు చూపే తెగువ వారు ప్రదర్శించే ప్రతిభాపాటవాలు ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకొని తాము ఎదుగుతూ తమ కుటుంబాన్ని కూడా అభివృద్ధి పథంలో నడపాలని కోరారు తెలిపారు.

కళాశ

గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, పోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆

ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శనివారం, జనవరి 4 ,2025

3

సావిత్రి భాయి పూలే ఆశయ సాధనకు

ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తీరు కోవెల శ్యామ్ సుందర్

మెట్ పల్లి: జనవరి03 (ప్రజా కలం)మొట్టమొదటి మహిళఉపాధ్యాయురాలు, విద్యావేత్త, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే ఆశయాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరు కోవెల శ్యామ్ సుందర్ కోరారు. సావిత్రిబాయి పూలే జయంతిని శుక్రవారం మెట్ పల్లి డివిజన్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.మహిళ విద్యాభివృద్ధికి వారి కృషి ఆచరణీయమని, మహిళలు వారి అడుగుజాడల్లో ప్రయాణించి మహిళ సాధికార దిశలో ప్రయనించలని కోరారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు చట్ట సభల్లో సమాన హక్కు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆయిటీ సుశీల, మెట్ పల్లి మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సోమిడి చిన్న అంజయ్య, తాడూరి యాదగిరి, గన్నరం శ్రీనివాస్, కావేరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

రుద్రంగి, జనవరి 03, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ఆహ్లాద పర్వతంపై కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని శుక్రవారం ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘనస్వాగతం పలికారు. స్వామి వారికి ఆది ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎంఎల్ఏ ను ఘనంగా సన్మానించారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చెర్మెన్ చెలుకలు తిరుపతి, ఆలయ కమిటి చెర్మెన్ కొమిరె శంకర్, నాయకులు గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, ఎర్రం గంగనర్సయ్య, తర్రె లింగం, స్వర్గం పరందాములు, పడాల శ్రీనివాస్, అక్కెనపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

రుద్రంగి, జనవరి 03, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని కేరళ గ్లోబల్ హైస్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భముగా భారత తొలి మహిళ సంఘసంస్కరిని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని పురష్కరించుకొని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన 30 విద్యర్థులకు ఫన్ గేమ్ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. అనంతరం రెండు స్కూళ్ళ ప్రిన్సిపాల్స్ లతీక, హరినాథ్ రాజు లు మాట్లాడుతూ.. అనేక కష్టాలను ఎదుర్కొని మహిళలకు, వెనుకబడిన వర్గాలకు విద్య అత్యవసరమని గ్రహించి తానే ఉపాధ్యాయురాలిగా అవతారం ఎత్తి ప్రజలకు విద్యను అందించారని, వారి ఆశయాలకు అనుగుణంగా సమాజం చైతన్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేరళ స్కూల్ కరస్పాండెంట్ బాబు నంబీయర్, కృష్ణవేణి హైస్కూల్ కరస్పాండెంట్ ఏలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 03 (ప్రజా కలం)భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 145వ జయంతి కార్యక్రమం మెట్ పల్లి లో సావిత్రి బాయి పూలే విగ్రహం వద్ద జయంతి కార్యక్రమం బామ్ సేఫ్, భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బామ్ సేఫ్ రాష్ట్ర నాయకులు దయ్య రాజారాం,భారతీయ విద్యార్థి మోర్చా మెట్ పల్లి నాయకులు నీరటి మాధవన్, బి వై యం రాష్ట్ర అధ్యక్షులు దయ్య రఘువీర్,జెట్టి లింగం,తుల రాజేందర్, బర్ల సాయన్న,యమ రాజయ్య, గోరుమంతుల సురేందర్, నీరటి నరేందర్, సోమిడి శ్యామ్,తొగెటి అంజయ్య, సోమిడి మహేందర్,సిర్ణం తిరుపతి రెడ్డి, సోమిడి జైరామ్ ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, కార్మికులు, కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి ఫూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చాలి

- మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జ్ అరుణ్ కుమార్

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 03 (ప్రజా కలం)సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలు మెట్ పల్లి న్యాయ వాదుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అన్నారు. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య అని పేర్కొన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారన్నారు.నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిందన్నారు. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలునని, కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని, ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వుప్పాల లింబాద్రి, సెక్రెటరీ వేణుగోపాల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లేశం, ఏజిపి హఫీజ్,న్యాయవాదులు వెంకట నరసయ్య, ఓజ్జల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, స్రవంతి, సురక్ష లక్ష్మారెడ్డి, శంకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, తులా రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి భాయి ఫూలే జయంతి వేడుకలు

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 03 (ప్రజా కలం)పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ రావులపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ స్త్రీవిద్య, సామాజిక దురాచారాల నిర్మూలన, విజ్ఞానము స్వేచ్ఛ స్వాతంత్రాలను శ్రీజాతికి ప్రసాదించిన సంఘసంస్కర్త భారత దేశపు మొదటి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే అని అన్నారు. 1831 జనవరి 3న మహారాష్ట్ర సాతారా జిల్లా నయాగావ్ గ్రామంలో జన్మించినదని, అనగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే తో వివాహం జరిగిన తర్వాత భర్త ప్రోత్సాహంతో తన దగ్గరే చదవడం రాయడం నేర్చుకొని వాడవాడల్లోకి ప్రతి గడపకు ఎన్నో అవమానాలను ఎదురొడ్డి ఎదుర్కొని చదువు కుసుమాలను అందరికీ అందించిన గొప్ప వ్యక్తి అని,1852 మహిళా సేవా మండలి ని దేశవ్యాప్తంగా 52 పాఠశాలలను స్థాపించారు. 1863లో ఒక శరణాలయాన్ని స్థాపించి అనాధలకు వితంతువులకు ఆశ్రయం కల్పించి సాంఘిక దురాచాలను రూపుమాపేందుకు కృషి చేశారని ,పూణేలో ప్లేగు వ్యాధి బాధితులకు సేవ చేశారని అన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు ఉన్నతమైన స్థానాలు చేరుకోవడంలో స్ఫూర్తిని పొందాలని విద్యార్థులను కోరారు. అనంతరం కళాశాలలో పని చేస్తున్న మహిళ అధ్యాపకురాల్లను ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, జాతీయ సేవా పథకం అధికారి గోవిందుల వెంకటేష్, సీనియర్ అధ్యాపకులు శ్రీనివాస్, శ్రీనివాస్, జగపతి, మహేశ్వరి, నరసయ్య, రాజేశ్వరరావు, కిరణ్ కుమార్, ప్రతిభ, సుదర్శన్, మంజుల స్వర్ణలత,జాకీర్, జమున, నవీన్ కుమార్, జ్ఞానేశ్వర్,నాగేశ్వర్, అమీనా,పీరదౌసి, సాజియా, భార్గవి, బాలరాజు, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

- అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు

- మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 0 3 (ప్రజా కలం) పరిసర ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. మెట్ పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తా లో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రెండు మొరం ట్రాక్టర్లు, ఒక ఇసుక టిప్పర్ల పరిశీలించగా, ఎటువంటి అనుమతులు లేవని,ఆ తరువాత వాహనాలను ఎస్ ఐ కిరణ్ కుమార్ పోలిస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. అనంతరం తహశీల్దార్ కు అప్పగిస్తామని, ఆత్మనగర్ వాగులో నుంచి అక్రమంగా ఇసుకను తరలించడానికి వినియోగిస్తున్న జేసీబీని పట్టుకోవడం జరిగిందని, వాహన యజమానిపై కేసు నమోదు చేసి..వాహనాన్ని కోర్టుకు అప్పగిస్తామన్నారు. వాగులు, గుట్టల నుంచి అనుమతులు తీసుకొని మాత్రమే మొరం, ఇసుకను తరలించాలని,అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నిరంజన్ రెడ్డి వెల్లడించారు

ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ అమలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- 10వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం,సాయంత్రం ప్రత్యేక తరగతుల నిర్వహణ

- పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన ప్రత్యేక కార్యాచరణను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,జనవరి 03:(ప్రజాకలం ప్రతినిధి)రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మన జిల్లా విద్యార్థులు ఉత్తమమైన ఫలితాల సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన ప్రత్యేక కార్యాచరణను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం ఇప్పటినుండి ప్రణాళిక ప్రకారం విద్యార్థుల స్థాయిని పెంచి వారి సామర్థ్యాల ప్రకారం మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు ఉదయం,సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని,పిల్లలకు స్నాక్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని,విద్యార్థులకు ప్రతిరోజు నిర్దేశించిన కార్యచరణ ప్రకారం సబ్జెక్టుల్లోని పాఠ్యాంశాల వారీగా పరీక్షలు నిర్వహించాలని,ప్రతి పదవ తరగతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఉన్నత పాఠశాలలోనే హెడ్ మాస్టర్ ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయులు పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయ్ పూలె జయంతి

విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ప్రతి మండలం నుంచి ఒక ఉపాధ్యాయురాలికి సన్మానం

- ఘనంగా జరిగిన మహిళ ఉపాధ్యాయురాల దినోత్సవం వేడుకలు

పెద్దపల్లి,జనవరి 03:(ప్రజాకలం ప్రతినిధి)ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కార్యక్రమాన్ని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని,ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి మండలం నుంచి ఒక మహిళా ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే చాలా కృషి చేశారని,దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభించారని అన్నారు.సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మనం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 03 (ప్రజా కలం) మున్సిపల్ కార్యాలయం సమీపంలోని భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూన గోవర్ధన్ వారు మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే అణగారిన వర్గాల హక్కుల కోసం జ్యోతి రావు పూలే తో కలిసి ఎంతోమందికి విద్యను అందించిన మహనీయులని కొనియాడారు.మన దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పనిచేసి నేటికీ ఎంతో మంది మహిళలకు ఆదర్శనీయం వారి జీవితం అన్నారు. అలాంటి మహానియురాలిని వారి జయంతి సందర్భంగా స్మరించుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,నియోజకవర్గం ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు..

ప్రజాకలం
శనివారం, జనవరి 4 ,2025

రైతుల కోసం పథకాలు...

కొత్త ఏడాది రైతుల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టింది. ప్రకృతి వైపరిత్యాలతో తల్లడిల్లుతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రధాని ఫసల్ బీమా యోజన పరిధిని పెంచింది. ఇందుకు 69 వేల 515 కోట్లు ఈ పథకానికి కేటాయించింది. ఈ పథకంతో 4 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. అంతేకాకుండా పీఎం ఫసల్ బీమా యోజనలో మార్పులు చేశారు. 23 రాష్ట్రాలకు , 4 కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈ పథకంలో భాగస్వామ్యం ఉంది. అయితే బీమా చెల్లింపు విషయంలో ఈశాన్య రాష్ట్రాలకు 90 శాతం ప్రీమియంను కేంద్రమే భరించబోతోంది. మిగతా రాష్ట్రాల్లో 50 శాతం చెల్లిస్తారు.. మరోవైపు ఎరువులపై సబ్సిడీని పెంచింది కేంద్రం.. విపత్తు తీవ్రతను తగ్గించడానికి కృషి చేస్తునట్టు తెలిపారు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్.. ఈ సంవత్సరాన్ని రైతు సంక్షేమ సంవత్సరంగా ప్రధాని మోదీ ప్రకటించారని అన్నారు. ఫసల్ బీమా యోజన రైతు జీవితాల్లో గణనీయమైన మార్పును తెచ్చిందన్నారు. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం 11.9 లక్షల కోట్లు గత పదేళ్లలో ఖర్చు చేసినట్టు వెల్లడించారు. అంతేకాదు 2025లో తొలి క్యాబినెట్ భేటీని ప్రధాని మోదీ రైతులకు అంకితం చేసింది కేంద్రంఇక డీఏపీపై అదనపు భారాన్ని కేంద్రమే భరించనుంది. ఇకపై ఒక 50 కిలోల డీఏపీ బస్తా 1350 రూపాయలకే లభ్యం కానుంది. కేంద్రం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది రైతులకు లబ్ధి చూకూరనుంది. అదేవిధంగా ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ'కి కేంద్రం రూ.800 కోట్ల నిధిని ఏర్పాటు చేసింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో నిర్వహించిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు.క్యాబినెట్ నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు ప్రధానిమోదీ. రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం తమదేనని.. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే మన రైతులు గర్వకారణమన్నారు. 2025 మొదటి క్యాబినెట్ భేటీని రైతుల శ్రేయస్సు కోసం అంకితం చేయడం?ఆనందంగా ఉందన్నారు మోదీ.2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేసి 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చింది. అయితే, భూస్థాయిలో ఉన్న వాస్తవాలు మాత్రం వ్యవసాయ విధానాల్లో ఉన్న లోపాలను, కార్పొరేట్ లాభాలను కాపాడే విధానాలను, ప్రతిపక్షాల గళాన్ని అణిచివేసే ప్రభుత్వ వైఖరిని వెల్లడించాయి. ప్రభుత్వం ప్రారంభంలోనే రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కొన్ని పథకాలను ప్రవేశపెట్టింది. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాలు రైతులకు ఏడాదికి రూ. 6,000 సాయం అందజేయడం ద్వారాఆర్థిక ఒత్తిడిని తగ్గించడమే లక్ష్యంగా ప్రవేశపెట్టబడ్డాయి.భూమి ఆరోగ్యకార్డులు, ప్రధానమంత్రి పంట భీమా యోజన వంటి పథకాలు సుస్థిర వ్యవసాయానికి, పంట నష్టాల నుంచి రక్షణకు ఉపయోగపడతాయని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులు, శీతల గిడ్డంగుల వంటి మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించే ప్రయత్నంగా గొప్పగా చాటుకున్నారు. కానీ, ఈ చర్యలు పరిమిత ప్రభావాన్ని మాత్రమే చూపించాయి. పిఎం కిసాన్ పథకం ద్వారా కొంతమంది రైతులకే లబ్ధి కలిగింది. అయితే కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు వంటి వారు పూర్తిగా ఈ పథకాల పరిధికి దూరంగా ఉన్నారు. పంట భీమా పథకాలు చాలా సందర్భాల్లో రైతులకు న్యాయమైన పరిహారం అందించలేకపోయాయి. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న లక్ష్యం దూరమైంది.జాతీయ నమూనా సర్వే కార్యాలయం (ఎన్ఎస్ఎస్ఒ) ప్రకారం, వ్యవసాయ కుటుంబం సగటు నెలసరి ఆదాయం కేవలం రూ. 10,218 మాత్రమే. ఇది బతుకుదెరువుకు సరిపడటం లేదు. 2020లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలు ఈ సమస్యలను మరింతగా వేగవంతం చేశాయి. వీటిని సంస్కరణలుగా ప్రచారం చేసినప్పటికీ, రైతులు వీటిని తమ జీవనోపాధిపై నేరుగా దాడిగా చూశారు. కనీస మద్దతు ధర (ఎంఎస్పి) వ్యవస్థను బలహీనపరచడం, వ్యవసాయ మార్కెట్లను కార్పొరేట్ సంస్థలకు అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాలు చిన్న రైతులను పెను ప్రమాదంలోకి నెట్టేశాయి. ఈ చట్టాలపై రైతుల నిరసనలు విరుచుకుపడ్డాయి. ముఖ్యంగా పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్ ప్రాంతాల రైతులు ఢిల్లీకి చేరి ఏడాదిన్నరపాటు శాంతియుత నిరసనలు కొనసాగించారు.కానీ ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించడానికి బదులుగా, కఠినమైన చర్యలను తీసుకుంది. నిరసనకారులపై టియర్ గ్యాస్, వాటర్ కాన్నన్‌లు వాడటంతో పాటు, 750 మందికి పైగా రైతులు అకాల మరణాల పాలయ్యారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చివరికి ఈ చట్టాలను 2021 నవంబరులో వెనక్కి తీసుకున్నప్పటికీ, రైతుల ప్రధాన డిమాండ్లలో ఒకటైన స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను ఇప్పటికీ అమలు చేయలేదు. పంటల ఉత్పత్తి ఖర్చును 1.5 రెట్లు ఎంఎస్పిగా నిర్ణయించడం వంటి అంశాలు ఇంకా ఎదురుచూస్తూనే ఉన్నాయి.రైతుల ఆర్థిక సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. భారత దేశంలో 86 శాతం మంది రైతులు రెండు హెక్టార్ల కంటే తక్కువ భూమిని కలిగి ఉన్న చిన్న రైతులే. వీరు పెరుగుతున్న ఖర్చులు, సంస్థాగతరుణాల లభ్యతలో లోపం, మార్కెట్ లో అస్థిరత వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు ప్రభుత్తం తన ప్రాధాన్యతలను మారుస్తూ, రైతు జీవనోపాధిని సురక్షితంగా చేయడానికి దిశానిర్దేశం చేయాలి. వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులకు పథకాలు అందుబాటులోకి తెచ్చి, ఆర్థిక న్యాయం చేయాలి. రైతుల డిమాండ్లను తీర్చి, సమర్థనీయమైన వ్యవసాయ విధానాలను అమలు చేయడం ద్వారా మాత్రమే ఒక ప్రజాస్వామ్య భారతదేశం ఆవిర్భవించగలదు.

చెరువు శిఖం భూమిని పరిరక్షించాలి

పెద్దపల్లి,జనవరి 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) కాల్వశ్రీరాంపూర్ మండలం పందిల్లలో సర్వే నెంబర్ 185 లో గల 43.03 ఎకరాల చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురైందని అదే గ్రామానికి చెందిన కొంజు కుమార స్వామి తెలిపారు.శిఖం భూమిలో దాదాపు 30 ఎకరాల వరకు కబ్జాదారులు ఆక్రమణలకు పాల్పడ్డారని వాపోయారు.చెరువు కింద దాదాపు 100 ఎకరాల సాగు అయ్యేదని,శిఖం భూమి ఆక్రమణలతో ప్రస్తుతం 20 ఎకరాలు కూడా సాగు కావడం లేదన్నారు.చెరువు శిఖం భూమి ఆక్రమంతో చెరువులో నీరు లేక భూములు సాగు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.చెరువు,ప్రభుత్వ భూముల ఆక్రమణలు,కబ్జాలపై అనేక సార్లు జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేసినా స్పందించడం లేదని అసహనం వ్యక్తం చేశారు.భూ ఆక్రమణలపై విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ భూమి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజాకలం
◆ ఉమ్మడి కరీంనగర్ ◆
శనివారం, జనవరి 4, 2025
కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి
4

వేద వ్యాస ఉన్నత పాఠశాల మహిళా ఉపాధ్యాయునిలకు ఘన సన్మానం

కాల్వ శ్రీరాంపూర్,జనవరి 03:(ప్రజాకలం ప్రతినిధి)మండల కేంద్రంలోని వేదవ్యాస ఉన్నత పాఠశాల లో మాతా సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయునిలను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలి అంటే మొదటగా మహిళలే అక్షరాస్యులు అవ్వాలని జ్యోతిరావు పూలే దంపతులు భావించి మహిళా చైతన్యం కోసం బడుగు బలహీన వర్గాల బాలికలకు,మహిళలకు విద్య యొక్క ఆవశ్యకతను తెలియపరుస్తూ,ఎన్నో అవమానాలను భరిస్తూ దళితవాడల్లో బాలికా పాఠశాలను స్థాపించి అంచలంచలుగా దేశం మొత్తం విద్యాసంస్థలు స్థాపించి ప్రతి బాలిక,ప్రతి మహిళ విద్యావేత్తగా ఎదిగేలాగా సామాజిక రుగ్మతలను పారదోలే విధంగా శిక్షణ ఇచ్చిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే అన్నారు,నేటి సమాజంలో బాలికలు,మహిళలు విద్యావంతులై సమసమాజ అభివృద్ధికి తోడ్పాటు అవ్వాలన్నారు.విద్యావంతులుగా,ఆర్థిక,సామాజిక,రాజకీయ రంగాల్లో మహోన్నతులు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దివాకర్,ప్రిన్సిపల్ సదయ్య,సీనియర్ కరస్పాండెంట్ అనుముల రాజు,రిపోర్టర్ వెంకటరాజం,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిహెచ్ దేవామని,జి లావణ్య,డి స్వాతి,టీ కావ్య,బి శ్రావణి, పీ కావ్య,ఎం శ్రీలేఖ,కే అర్చన,పి శ్వేత,టి జోష్నాదేవి, శ్రీకాంత్,స్వరూప,రాజేశ్వరిఅశోక్,క్రాంతి,బద్రి తదితరులు పాల్గొన్నారు.

మహిళా లోకనికి విద్యను అందించిన మహోన్నత శక్తి సావిత్రిబాయి పూలే

- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జూపాక ఉమామహేశ్వర్

కాల్వశ్రీరాంపూర్,జనవరి 03:(ప్రజాకలం ప్రతినిధి)మహిళా లోకనికి విద్యను అందించిన మహోన్నత శక్తి సావిత్రిబాయి పూలే అని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జూపాక ఉమామహేశ్వర్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం శ్రీరాంపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మాత సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ విగ్రహం తో పాటు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి,ఘనంగా నివాళు లర్పించారు.ఎన్నో ఏళ్లుగా చేస్తున్న తమ డిమాండ్ ని పరిగణలోకి తీసుకొని సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం శ్రీరాంపూర్ మండల శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.మండల అధ్యక్షులు జూపాక ఉమామహేశ్వర్ మాట్లాడుతూ వందలాది సంవత్సరాలుగా విద్యకు దూరంగా ఉంచబడిన దళిత బడుగు బలహీన వర్గాల మహిళల బాలికలను చైతన్యపరచుటకు,సమాజాభివృద్ధికి చెందాలంటే మహిళలై ముందు విద్యావంతులు కావాలని తరచి ఆ కాలంలో ఎన్నో అవమానాలు భరిస్తూ శ్రీ చైతన్య అభివృద్ధి కై భర్త జ్యోతిరావు పూలే సహకారంతో మొదటి బాలిక పాఠశాలను దళిత బాడలను స్థాపించి సమాజంలో అంటరానితనం నిర్మూలనకు బాల్యవివాహాల నిర్మూలనకు ఎంతగానో శ్రమించిన మహోన్నత శక్తి సావిత్రిబాయి పూలే అన్నారు.నేటి సమాజంలో ప్రతి మహిళ బాలిక విద్యావంతురాలుగా ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వేదవ్యాస హై స్కూల్ కరస్పాండెంట్ చింతల దేవామని, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు తాత సాయికిరణ్,నాయకులు యం.డి మునీర్,చిలువేరు సంపత్,రామగల్ల సురేష్,కళాకారులు బర్ల తిరుపతి,పాల శంకర్,రాచర్ల రాజు,జీ.లావణ్య, డి.స్వాతి,యం.శ్రీలేఖ, టి.కావ్య,బి.శ్రావణి,పి.కావ్య,మహాదేవ హాస్పిటల్ తేజశ్రీ,భవాని,నర్సింగోజుల లావణ్య,అంబాల సతిష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే

- కాంగ్రెస్ పార్టీ మండల యువ అధ్యక్షులు సోన్నాయి టెంకం శివరామకృష్ణ

కాల్వ శ్రీరాంపూర్,జనవరి 03:(ప్రజాకలం ప్రతినిధి) ఆడపిల్లల విద్య కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి,సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కాంగ్రెస్ పార్టీ మండల యువ అధ్యక్షులు సోన్నాయి టెంకం శివరామకృష్ణ కొనియాడారు.శుక్రవారం మహిళ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో లోని అంగన్వాడి 1వ సెంటర్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం అంగన్వాడి సెంటర్ కు బ్లాక్ బోర్డ్, నాలుగు కార్నర్ బాక్సులను అందజేశారు.ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ.సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో విద్య నేర్చుకొని మహిళల కోసం విద్యాలయాలు ఏర్పాటు చేసి విద్యనందించారని, మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని వంటింటికే పరిమితం కాకుండా సమాజంలో స్త్రీల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను వ్యవస్థను వ్యతిరేకిచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి శ్రీధర్ బాబు,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్,ఆషాడపు సురేష్,కొంత మధుకర్,గడ్డం రాజేష్,బందెల శ్రీనివాస్,మద్దుల నరేష్,అంగన్వాడి సిబ్బంది,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డిపోలో జాతీయ భద్రత మాసోత్సవం

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 0 3 (ప్రజా కలం) డిపోలో జాతీయ భద్రత మాసోత్సవాలు-2025 కార్యక్రమం ను మెట్ పల్లి డిపో మేనేజర్ దేవరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల డి.టి.ఓ శ్రీనివాస్, కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ లు పాల్గొన్నారు.జగిత్యాల డి.టి.ఓ శ్రీనివాస్ మెట్ పల్లి డిపో లో జాతీయ భద్రత మాసోత్సవాలు-2025 కార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన డ్రైవర్, కండక్టర్ లకు ప్రగతి చక్రం అవార్డ్స్ డి.టి.ఓ శ్రీనివాస్ అందచేశారు. కార్యక్రమంలో మెకానిక్ సూపర్వైజర్ ఐ ఆర్ కె రెడ్డి, బి ఎన్ లాల్, బి ఎస్ నారాయణ,ఆఫీస్ డిప్యూటీ సూపరిండెంట్ నాగన్న , ఏ డి శేఖర్, ఏస్ డి ఐ శేఖర్ తో పాటు నగేశ్,జనరల్, వేణుగోపాల్ మెకానిక్,సురేందర్, మెకానిక్, అధిక సంఖ్యలో డ్రైవర్లు, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- కాఫీ విత్ టీచర్స్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,జనవరి 03:(ప్రజాకలం ప్రతినిధి)ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో ఉపాధ్యాయులు ఆత్మవిశ్వాసం పెంపొందించాలనిహౌజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధర్మారం మండలాల ఉపాధ్యాయులతో నిర్వహించిన కాఫీ విత్ టీచర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించే ఉపాధ్యాయులు ప్రశంసనీయులని కలెక్టర్ అన్నారు.పాఠశాలకు హాజరైన విద్యార్థులలో ఉన్న ఆత్మ న్యూన్యత భావాన్ని తొలగించి వారిలో విశ్వాసం కలిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మేలు కోసం ఉపాధ్యాయులు చేస్తున్న శ్రమ ను జిల్లా యంత్రాంగం గుర్తిస్తుందని, బాగా పని చేసే ఉపాధ్యాయులకు సిబ్బందికి జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి,జిల్లా అకాడమిక్ అధికారి పీఎం షేక్,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

డీజీఎం గా పదోన్నతి పొందిన లక్ష్మి నారాయణ కు ఆత్మీయ సన్మానం

రామగిరి,జనవరి 03:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)సెంటనరీ కాలనీలో ఆర్ జి - 1, జి వి టి సి,లోఎస్.ఇ,గా విధులు నిర్వహిస్తున్న ఇనుగాల లక్ష్మీనారాయణ కు డీజీఎం గా పదోన్నతి పొందిన సందర్భంగా తొటి ఉద్యోగులు కలిసి గురువారం శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఆత్మీయ సన్మానం లో భాగంగా ఇనుగాల లక్ష్మీనారాయణ ఉద్యోగరీత్యా సర్వీసులో ఎన్నో ఉన్నతమైనటువంటి సేవలు సింగరేణికి అందించి ఎన్నో కంపెనీ ద్వారా అవార్డులు పొంది.తోటి ఉద్యోగులతో కల్విడిగా ఉంటు అందరి ఆదరభిమానాలు పొందాలని ఇలాంటి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి లక్ష్మీనారాయణ కు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఎల్లవేళలా అందించాలని సహ ఉద్యోగులు కోరారు.లక్ష్మీనారాయణ సన్మానించిన వారిలో గౌతమ్ శంకరయ్య,ఆకునూరి బాలంకూస్,ఐరేని ఉదయ్ కుమార్,బొచ్చు శంకర్,పొన్నం సదయ్య,పలకపాటి రాములు,గిటుకు శ్రీనివాస్,సారయ్య,ఆకుల వెంకన్న,సురేష్,మోహన్ లు ఉన్నారు.

మహిళా అభ్యుదయవాది సావిత్రీబాయి

-పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేన సురేష్ గౌడ్

పెద్దపల్లి,జనవరి 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తొలి మహిళా ఉపాధ్యాయురాలు,మహిళల అభ్యున్నతి కోసం పనిచేసిన అభ్యుదాయవాది సావిత్రీ బాయి పూలే అని పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేన సురేష్ గౌడ్ అన్నారు.సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని అధికారంగా ప్రకటించడం హర్షణీయమన్నారు.స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మహిళ ఉపాధ్యాయులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పూలమాలలు,శాలువాతో ఘనగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్,తూముల సుభాష్ రావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేడగోని శ్రీనివాస్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగుల సంతోష్,ఎరుకల రమేష్, తాడూరు శ్రీమాన్,కట్ట నరేంద్ర చారి,కోదాది భాన్కర్,నల్వాజి తిరుమల్ రావు,కనకయ్య,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదును సత్వరమే పరిష్కరించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 03(ప్రజా కలం) రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని ఆకస్మికంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ తనిఖీ చేశారు. మెట్ పల్లి ఆర్డీఓ కార్యాలయంని తనిఖీ చేసి. రికార్డు గదులను పరిసరాలను పరిశీలించారు. ఉద్యోగులు ఎంతమంది ఉన్నారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయాన్ని సంబంధించిన రికార్డ్స్ సరిగ్గా నమోదు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అనంతరం కోర్టు కేసులు, ధరణి దరఖాస్తులను పరిశీలించారు. ఆర్డీవో ఆఫీస్ కు వచ్చే అన్ని ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. అధికారులకు అందరు సమయపాలన పాటించాలని సూచించారు. ఆఫీస్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని చెప్పారు. కలెక్టర్ వెంట, ఆర్డీవో శ్రీనివాస్,మండల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ యువ కేంద్రం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

సుల్తానాబాద్,జనవరి 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)
మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ఈ నెల 5,6న నిర్వహించడం జరుగుతున్నదని నెహ్రు యువ కేంద్రం వాలంటీర్ తెలిపారు.ఈ స్పోర్ట్స్ మీట్ లో కబడ్డీ,వాలీబాల్, బ్యాట్మింటన్,రన్నింగ్ రేస్,షార్ట్ ఫుట్ క్రీడలు నిర్వహించనున్నారు.ఈ క్రీడల్లో విజేతలుగా నిలిచిన జట్టులకి రూ.4వేల విలువగల స్పోర్ట్స్ కిట్,మెడల్స్,కేంద్ర ప్రభుత్వం చే జారీ చేయబడ్డ సర్టిఫికెట్స్ ఇవ్వబడును.వివరాల కొరకు రేషవేణి మహేష్-7993604489,సత్యనారాయణ-93965 40067 సంప్రదించాలని తెలిపారు.

4న జిల్లాస్థాయి సాంఘికశాస్త్రం ప్రతిభ పరీక్ష

-సాంఘికశాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్షుడు రమేష్

పెద్దపల్లి,జనవరి 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రాష్ట్ర విద్యాపరిశోధన మండలి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన

ప్రతిష్టాన్,జిల్లా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుల వేదిక సంయుక్త నిర్వహణలో జనవరి 4న పదవ తరగతి విద్యార్థులకు జిల్లాస్థాయి సాంఘికశాస్త్ర ప్రతిభాపాటవ పరీక్షనిర్వహిస్తున్నట్లు జిల్లా సాంఘికశాస్త్ర ఫోరం అధ్యక్షుడు మార రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం రాజనర్సు తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివే ప్రభుత్వ,జిల్లా పరిషత్ పాఠశాలలు, ప్రభుత్వ యాజమాన్యంలోని అన్ని రకాల పాఠశాల విద్యార్థులు, గురుకులాలు,కేజీబీవీ,మోడల్ స్కూల్ పాఠశాలలలో చదివే విద్యార్థులందరూ పరీక్షకు హాజరుకావాలని కోరారు. జిల్లాస్థాయిలో నిర్వహించే ప్రతిభా పాటవ పరీక్షకు మూడు కేటగిరీలలో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలకు విద్యార్థులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో జనవరి 21న జరిగే ప్రతిభ పాటవ పరీక్షకు పంపిస్తామని అన్నారు.జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల తెలుగు మీడియం కేటగిరీ,ఇంగ్లీష్ మీడియం కేటగిరీ,అన్ని రకాల రెసిడెన్సీయల్ ఇంగ్లీష్ మీడియం కేటగిరీల్లో ముగ్గురు విద్యార్థుల చొప్పున రాష్ట్రస్థాయికి ఎంపిక చేయనున్నట్లు వివరించారు

డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించిన ఇంచార్జ్ కమిషనర్ అరుణ శ్రీ..

గోదావరిఖని, జనవరి 03: (ప్రజా కలం ప్రతినిధి)
రామగుండం నగరపాలక సంస్థ డంపింగ్ యార్డ్ స్థలాన్ని వెంటనే ఉపయోగంలోకి

తీసుకురావాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ టీవీ ఎ సి) జె. అరుణ శ్రీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాలను సందర్శించారు. ముందుగా రామగుండం లోని సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను సందర్శించి పూర్తి సామర్థ్యంతో పని చేసేందుకు అవసరమైన సిబ్బందిని కేటాయించాలని ఆదేశించారు. నీటిని పూర్తిగా శుద్ది చేసిన తరువాతనే బయటకు వదలాలని అన్నారు. అలాగే ప్లాంట్ లో పని చేసే సిబ్బందికి అవసరమైన మరుగు దొడ్లు తదితర వసతులు కల్పించాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ %-% 4 సమీపంలో డంపింగ్ యార్డ్ కొరకు సింగరేణి సంస్థ కేటాయించిన స్థలం ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం గోదావరి ఒడ్డున ఉన్న హిందూ శ్మశాన వాటిక ను సందర్శించారు. శ్మశాన వాటికలో అంత్యక్రియల కోసం వచ్చే వారికి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు, సౌకర్యాలు వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. శ్మశాన వాటికలో జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ రాయలింగు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డి ఇ శాంతి స్వరూప్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, కుమార స్వామి తదితర అధికారులు పాల్గొన్నారు.

ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నూతన డైరీ ఆవిష్కరణ

గోదావరిఖని, జనవరి 03: (ప్రజా కలం ప్రతినిధి)

నూతన సంవత్సరం 2025 లో ప్రతి ఒక్కరు కొత్త ఉత్తేజాన్ని ఏర్పరుచుకోవాలని, అనుకున్న పనులన్నీ సకాలంలో జరగాలని రామగుండం కమిషనరేట్ లోని గోదావరిఖని ఏసీపీ కార్యాలయం ఛాంబర్ లో ఏసిపి మడత రమేష్, ఖని 1టౌన్ సిఐ చేతుల మీదుగా నూతన సంవత్సరం సందర్భంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ముద్రించిన 2025 డైరీని మద్దెల దినేష్ అధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరంతరం పేద ప్రజలకు మంచి జరగలని, మంచి సమాజం కోసం పాటు పడుతున్న ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా అనాధలకు అభాగ్యులకు, నిరాశ్రయులకు నిరంతరం సేవ చేయడం గొప్ప విషయమని సమాజంలో ప్రజలకు అండగా నిలవడం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. ఈ డైరీ ఆవిష్కరణలో స్వచ్ఛంధ సంస్థల ఐక్య వేదిక నిర్వాహకులు అధ్యక్షులు మంచికట్ల దయాకర్, ఉపాధ్యక్షులు చంద్రకళ, కంది సుజాత, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు రేణికుంట్ల నరేంద్ర, నవీన్ కుమార్, గంగరపు సురేష్, కొమ్మ చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా జాతి స్ఫూర్తి ప్రదాత
సావిత్రిబాయి పూలే

- మహిళా ఉపాధ్యాయులను ఘనంగాన సన్మానించిన పెద్దపల్లి వార్డు కౌన్సిలర్లు
- పీడత ప్రజల విముక్తి కొరకు పోరాడిన తొలి మహిళ
- 23 వార్డులో ఘనంగా సావిత్రిబాయి ఉపాధ్యాయుల మహిళ జయంతి ఉత్సవం

పెద్దపల్లి,జనవరి 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ధునిక భారతదేశంలో మహిళలు సర్వశక్తి సంపన్నులుగా ఎదుగుదలలో సావిత్రిబాయి పూలే స్ఫూర్తి కానవస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ పేర్కొన్నారు.పెద్దపల్లి పట్టణ 23వ వార్డులో ఇండియన్ మిషన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరిగిన 194వ సావిత్రి బాయ్ పూలే మహిళా ఉపాధ్యాయ జయంతి వేడుకలకు వార్డు కౌన్సిలర్ తాడూరి పుష్పకళా శ్రీమాన్ అధ్యక్షత వహించారు. 23వ వార్డు ప్రజల పక్షాన పాఠశాల మహిళా ఉపాధ్యాయులైన గోవిందుల భాగ్యలక్ష్మి,పోగల అనుష,గుండ సువర్ణ,పార్వతి జ్యోతి,సి పెల్లి సప్న,మహిళ ఉపాధ్యాయులను పెద్దపల్లి వార్డు కౌన్సిలర్లు ఆయన తాడూరి పుష్ప కల,భూతగడ్డ సంపత్,తూముల సుభాష్ రావు లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తాడూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ గత అర్ధ శతాబ్దం కాలములో భారతదేశంలో మహిళలు అనేక రంగాలలో ముందుండి దేశానికి చోదక శక్తిగా నిలిచారని అన్నారు.సామాజిక రాజకీయ ఆర్థిక వ్యాపార వాణిజ్య రంగాలలో మహిళల భాగస్వామ్యంతో దేశం రూపురేఖలు మారిపోయాయని అన్నారు.సావిత్రిబాయి పూలే మహిళలు విద్యను అభ్యసించడం ద్వారానే సమాజంలో సాంఘిక దురాచారాలను రూపుమాపగలగాలని పేర్కొన్నారు. అనంత పాఠశాల కరస్పాండెంట్ ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారతకు సావిత్రిబాయి పూలే అమలు చేసిన విద్యావ్యక్తి వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించిందని అన్నారు.స్త్రీల హక్కుల పోరాటంలో సావిత్రిబాయి నిర్వహించిన పాత్ర మరువలేమని అన్నారు.తమ పాఠశాలలో మహనీయుల చరిత్రలో భాగంగా సావిత్రిబాయి పూలే గురించి విద్యార్థులకు బోధిస్తూ సావిత్రిబాయి ఆశయాలకు తోడ్పడుతున్నట్లు తెలిపారు.సాంఘిక ఉద్యమకారుడు మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని పెద్దపల్లిలో ఏర్పాటు చేయాలని కోరారు.నేటి మహిళలకు ఆమె స్ఫూర్తి తీసుకొని ముందుకు వస్తూ ఆర్థికంగా ఎదుగుదల సాధిస్తున్నారని తెలిపారు.సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో వార్డ్ కౌన్సిలర్లైన పుష్పకళా శ్రీమాన్,భూత గడ్డ సంపత్,తూముల సుభాష్ రావు లతోపాటు బొడ్డుపల్లి శ్రీనివాస్,పాఠశాల కరస్పాండెంట్ ధనుంజయ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయరాజ్,కందుకూరి నత్యనారాయణ,తాడూరు వివేక్,తాడూరి విశాల్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి03 (ప్రజా కలం)సావిత్రి భాయి భారతదేశంలో మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలన్నారు. సంఘ సంస్కర్త, కవియిత్రి, తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో మహిళ సాధికారత, హక్కుల కోసం గళమెత్తారు. సావిత్రి భాయి, ఆమె భర్త జ్యోతిరావు పూలే ఆధ్వర్యంలో 1848లో భారతదేశంలోనే మొట్టమొదటి మోడ్రన్ ఇండియన్ గర్ల్స్ స్కూల్ ను పూణేలోని బిడే వాడలో ప్రారభించారన్నారు. ఆమె తన మాతృభాష అయిన మరాఠీలో ఎన్నో రచనలు చేశారని వెల్లడించారు.సావిత్రిబాయి పూలే జయంతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. మహిళా ఉపాధ్యాయురాలను ఘనంగా సన్మానించారు. ఏ శైలజ. బి గంగాజల. వి శ్రీలత. జి మానస, ప్రధాన ఉపాధ్యాయుడు ఎస్ కె తాహెర్ పాల్గొన్నారు. దాసరి బాబు మాల సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ మహిళ ఉపాధ్యాయురాలకు శుభ పరిణామం ఆని సావిత్రిబాయి పూలే వల్ల ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జీవో

విడుదల చేయడం సంతోషించదగ్గ విషయమని కొనియాడారు. కార్యక్రమంలో బాంసేఫ్ నిర్వహించారు. దయ్య రఘు. నీరటి నరేందర్ సోమిడి శ్యామ్. సోమిది జయరామ్. దయ్య రవి. గొరుమంతుల సురేందర్. విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై
నిషేధాజ్ఞలు కోనసాగింపు

- అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్ పై చర్యలు

గోదావరిఖని, జనవరి 03: (ప్రజా కలం ప్రతినిధి)

సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంతో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-01-2025 నుండి 01-02-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు.

డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించామని పేర్కొన్నారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్స్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని తెలిపారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ ను వినియోగించాలో పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-01-2025 నుండి 01-02-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) బి.ఎన్.ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

పూలమాలవేసి నివాళులర్పించిన ఐపిఎస్ పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్

సుల్తానాబాద్,జనవరి 03'(ప్రజాకలం జిల్లాప్రతినిధి)
సావిత్రి బాయి పూలే 192 వ జయంతి వేడుకలు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లా కందారా తాలూక లోని నయాగావ్ గ్రామంలో జన్మించారు.సావిత్రి బాయి పూలే భారతదేశం లోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు,ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటు పడిన సంఘ సంస్కర్త, మహిళా చైతన్య మూర్తి అని కొనియాడారు.అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రి బాయి పూలే అని,సామాజిక ఉద్యమకారిణిగా అంతకుమించిన మానవతా వాదిగా సేవలందించిన సాహస వీర నారీమణి సావిత్రి బాయి పూలే ఆమె జీవితం నేటి మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.ఆమె జన్మదినం రోజు మహిళ ఉపాధ్యాయనీల దినోత్సవంగా జరుపుకోవడం ఆనందనీయమని,తెలంగాణ

ఎల్ఓసి అందచేసిన జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 03(ప్రజా కలం)కోరుట్ల నియోజకవర్గంలోని మెట్పల్లి మండలం జగ్గసాగర్ గ్రామానికి చెందిన సాన్విక అనారోగ్యానికి గురవాగా ప్రభుత్వం సీఎం అర్ ఎఫ్ ముఖ్యమంత్రి సహాయని ద్వారా వైద్య చికిత్స కోసం రెండున్నర లక్షల రూపాయలు మంజూరు కాగా,శుక్రవారం ఎల్ఓసి పత్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు బాధిత కుటుంబీకులకు అందచేశారు. ఈ ఎల్ వో సి మంజూరుకు సహకరించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పిడుగు తిరుపతిరెడ్డి అల్వాల నరసయ్య బాలకృష్ణ తదితరులు ఉన్నారు

ఖని సబ్ డివిజన్ పరిధిలో మాంజ వాడకం నిషేధం..

- నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన కఠిన చర్యలు తప్పవు
- ఎసిపి మడత రమేష్

గోదావరిఖని, జనవరి 03: (ప్రజా కలం ప్రతినిధి)
గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో చైనా మాంజ ను నిషేధించామని ఏసిపి మడత రమేష్ పేర్కొన్నారు. గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా చైనా మాంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని శుక్రవారం ఎసీపీ ఒక ప్రకటన లో హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చైనా మాంజ విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని

తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత చైనా మంజా వ్యర్థాల వల్ల పక్షులతోపాటు, మనుషులకు కూడా హానితో పాటు ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. చైనా మాంజా అమ్మినా, నిలువ ఉంచిన, రవాణా చేసినా ఐదేళ్లు పాటు జైలు శిక్ష, జరిమానా ఉంటుందని హెచ్చరించారు.

మహిళ హక్కులకై పోరాడిన వీర వనిత సావిత్రిబాయి పూలే

మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు

మంగపేట జనవరి 03 (ప్రజా కలం ప్రతినిధి) మహిళా హక్కులకై పోరాడిన వీర వనిత,చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని నాయకులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి అధికారికంగా జరపడం అభినందనీయం భారతదేశంలో మొట్టమొదటి సారిగా మహిళలకు, దళితులకు, గిరిజనులకు, వెనకబడిన తరగతులకు అందరికీ విద్య అందించిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. బాలిక విద్య, వితంతు విద్య, కోసం ఎన్నో పాఠశాలల నెలకొల్పిందన్నారు. ఆమె మహిళ హక్కులకై పోరాడిన వీర వనిత ఆమె ఆశయాలను కొనసాగించడం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అయ్యోరి యాణయ్య టి వి హిదాయతుల్లా గుగ్గిళ్ల సురేష్ రాజమల్లు సుకుమార్ పోలేబోయిన ఆదినారాయణ అన్నేబోయిన సమ్మయ్య భగవాన్ రెడ్డి పాల్గొన్నారు

ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శనివారం, జనవరి 4, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి

సరస్వతి విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్,జనవరి 03:(ప్రజాకలం ప్రతినిధి)మండలం లోని పెగడపల్లి గ్రామంలోని సరస్వతి విద్యాలయంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ సబ్బని ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయురాలుగా ప్రముఖ సంఘసంస్కర్తగా అణగారిన జాతుల అభ్యున్నతకే అలుపెరుగని పోరాటం చేసిన మహిళ విద్యాభివృద్ధి కోసం ఎన్నో పాఠశాలను తెరిచి మహిళలకు చదువు నేర్పించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలని సావిత్రిబాయి పూలేఅని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యాని విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో
సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ఎండపల్లి, జనవరి 03 : (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఎండపల్లి ఎంఈఓ గుండేటి రామచంద్రం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి సావిత్రిబాయి పూలే జీవితం గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది ఈ సందర్భంగా ఎండపల్లి ఎంఈఓ గుండేటి రామచంద్రం ప్రధానోపాధ్యాయులు ఇనుగుర్తి మునిందర్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు శాలువా తో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు సిహెచ్ రాజ్యలక్ష్మి పి సరస్వతి పి శారద జె ప్రసన్న దీపిక ఎం జ్యోతి ఎస్ సుధారాణి శనిగరపు రవి ఎన్ నరసింహ చారి జి శ్రీనివాస్ రెడ్డి జి శ్రీనివాస్ ఎల్ రమేష్ వెంకటేశ్వర్లు బొడ్డు ప్రవీణ్ కుమార్ భూమేష్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నట్లు శనిగరపు రవి తెలిపారు.

సహకార సంఘం ఏర్పాటు చేయాలని
వినతి పత్రం అందజేత

గొల్లపెల్లి జనవరి 03 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని వెంగళాపూర్ గ్రామంలో వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ ను ఏర్పాటు చేయలని అని జగిత్యాల జిల్లా డీసీఎం అధికారి మనోజ్ ను కలిసి మాజీ సర్పంచ్ బలబక్తుల కిషన్ వినతి పత్రం అందజేశారు. గతంలో వెంగళపూర్ గ్రామంలో 1980 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేయగా ఈ సంఘానికి 1992 లో గ్రామ శివారులో సర్వే నెంబర్ 448 ఊ లో విస్తీర్ణం 0-07-1/2 ను సంఘం పేరు మీద కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేశారు ఈ సంఘం చుట్టూ పక్కన ఉన్న గ్రామాలైన నందిపల్లే, రాపల్లి, ఇస్రాజ్ పల్లి,గంగాపూర్,యశ్వంతరావుపేట్, మల్లన్నపేట్, శంకర్రావుపేట,ఇబ్రహీంనగర్, బిబి రాజ్‌పల్లి గ్రామాలతో కలిపి 2005 సంవత్సరం వరకు వెంగళపూర్ గ్రామంలోనే వ్యవసాయ సహకార సంఘం ఉన్నది అయితే అదే 2005 సంవత్సరంలో వెంగళాపూర్ సంఘాన్ని గొల్లపెల్లి సహకార సంఘంలో విలీనం చేశారు మళ్ళీ వెంగళపూర్ గ్రామంలోనే వ్యవసాయ సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని ప్రక్కన ఉన్న గ్రామాల ప్రజలకు కూడా అనువుగా ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారినీ కోరారు

ఖో ఖో వరల్డ్ కప్ ఇంటర్నేషనల్ టెక్నికల్ అఫిషియల్ గా టీఎస్ యుటిఎఫ్ జిల్లా స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ అనంతుల రవీందర్ ఎంపిక

జగిత్యాల జనవరి 03:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించే ఖో ఖో వరల్డ్ కప్ ఇంటర్నేషనల్ టెక్నికల్ అఫీషియల్ గా జిల్లాకు చెందిన టీఎస్ యుటిఎఫ్ స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ అనంతుల రవీందర్ ఎంపికయ్యారు. ఈనెల 13 నుండి 19 వరకు న్యూఢిల్లీలో నిర్వహించే వరల్డ్ కప్ ఖో ఖో పోటీలలో రవీందర్ రిసరిగా, అంపర్ గా, స్కోరర్ గా వ్యవహరించ నున్నారనీ ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలిపింది. కాగా రవీందర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సారంగాపూర్ లో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు.రవీందర్ ఇంటర్నేషనల్ టెక్నికల్ అఫీషియల్ గా ఎన్నిక పట్ల టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు తిరుకోవేల శ్యామ్ సుందర్, అంబటి భుమేశ్వర్, జిల్లా కమిటీ హర్షం వ్యక్తపరిచింది.

క్రాంతి జ్యోతి సావిత్రి బాయి పులే జయంతి వేడుకలు..

గోదావరిఖని, జనవరి 03: (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని, శారదా నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రి భాయి పులే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. జై కిషన్ ఓఝూ, వైస్ ప్రిన్సిపాల్ సాబంశివ రావు, మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ డా. శారద, ఇతర అధ్యాపక బృంధం శ్రీమతి సావితి భాయి పూలే చిత్రపఠానికి పూల మాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌డా. జై కిషన్ ఓఝూ మాట్లాడుతూ.. మొదటి మహిళా టీచర్‌గా సావిత్రిబాయి పూలే చేసిన సేవ, ఆమె ఇచ్చిన స్ఫూర్తి, ధైర్యము ఇప్పటికి నేటి తరం మహిళలకు ఆదర్శంగా ఉండి వారినీ అన్ని రంగాలలో ముందుకు నడుపుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డా. జి. సుబ్బారావు, సవిత, శ్రీదేవి, డా. కిరణ్మయి, ఉషారాణి, శ్రీలత, జలజ, తిరుపతి, ఆంజనేయులు, డా. నరేష్, డా. సురేష్, డా. శంకరయ్య, నరేష్, డా. బి. రామకృష్ణ, కిరణ్, సారయ్య, డా. రవీందర్, శ్రీనివాస్, సతీష్, అరవింద్, షాకుర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోల్పోయాకే కల్వకుంట్ల కవితకు
బిసి నినాదం గుర్తుకు రావడం హాస్యాస్పదం
టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి

మెట్ పల్లి :(కోరుట్ల) ప్రతినిధి జనవరి 03 (ప్రజా కలం)గత పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో బిసిలకు తీవ్ర అన్యాయం చేసిన బిఆర్ఎస్ పార్టీకి అధికారం కోల్పోయాకే బిసిలు గుర్తుకు రావడం హాస్యాస్పదంగా ఉందనీ, రాజకీయ ఉనికి కోసమే ఎమ్మెల్సీ కవిత బిసి నినాదం పేరుతో రాజకీయ డ్రామాలాడుతున్నారనీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. ప్రస్తుతం అధికారం కోల్పోయిన తర్వాత బీసీలపై కపట ప్రేమ చూపుతూ కల్వకుంట్ల కుటుంబం ప్రజలను మభ్యపెట్టేందుకు మోసలి కన్నీరు కారుస్తోందనీ, రాజకీయ ఉనికి కోసమే కవిత బిసి నినాదం ఎత్తుకున్నారని మండిపడ్డారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో బిసిలను మోసం చేయడమే కాకుండా, వారికి న్యాయంగా దక్కాల్సిన నిధులను కూడా మళ్ళించిందని ఆరోపించారు. బిసిలకు సామాజిక న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. లిక్కర్ స్కామ్ లో ఇరుక్కున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సమాజంలో అప్రతిష్ట పాలుకావడంతో బిఆర్ఎస్ పార్టీలో ప్రాధాన్యం తగ్గిందనీ, బిఆర్ఎస్ పార్టీలో అధిపత్య పోరు కోసమే బిసిలను అడ్డు పెట్టుకొని రాజకీయ డ్రామాలాడుతున్నారని విమర్శించారు. బిసిలందరూ ఈస్వార్థ రాజకీయ కుట్రను గమనించి బిఆర్ఎస్ పార్టీ, కల్వకుంట్ల కవితల రాజకీయ పాచికలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడం కోసమే సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపడుతోందనీ, దీన్ని అడ్డుకునేందుకే ధర్నా నిర్వహించారా? అని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి కల్వకుంట్ల కవితను ప్రశ్నించారు.



అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యం
గ్రామాలను అనుసంధానం చేస్తూ రోడ్లు విస్తరణ
ప్రభుత్వ హామీ ప్రకారం సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇచ్చాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి,జనవరి 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) అభివృద్ధి,సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి మండలం కాపులపల్లి నుండి గోపయ్యపల్లి వరకు రూ. 1కోటి తో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణం పనులను శుక్రవారం ఎమ్మెల్యే విజయరమణ రావు శంఖుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గ్రామాలను అనుసంధానం చేస్తూ రోడ్లు విస్తరణ చేస్తున్నామని అన్నారు. అంతర్గత రహదారులను అభివృద్ధి చేసి ప్రజా రవాణా మరింత మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వానాకాలంలో సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అదనంగా చెల్లించామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. రానున్న సంక్రాంతికి రైతులకు ఏడాదికి ఎకరాకు రూ. 15 వేలు రైతు భరోసా చెల్లిస్తామని చెప్పారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్ కే దక్కిందన్నారు. గత 10ఏళ్ళ పాటు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టినా ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. పేదలు,రైతుల కోసం రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. రానున్న 4 ఏళ్ళ కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఈఈ గిరీష్ బాబు,డిఈఈ శంకరయ్య,పెద్దపల్లి మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప-సురేందర్, వైస్ చైర్మన్ మల్లారెడ్డి,డైరెక్టర్లు,విండో చైర్మన్లు చింతపండు సంపత్,మాదిరెడ్డి నర్సింహ రెడ్డి,నాయకులు ఎడెల్లి శంకర్,నూగిల్ల మల్లయ్య,గోపు శ్రీనివాస్,మందల సత్యనారాయణ రెడ్డి,కళబోయిన మహేందర్, యాంజాని మహేందర్,చొక్కయ్య, తదితరులు పాల్గొన్నారు

తాను చదువుకున్న పాఠశాలకు ఇరువై బెంచిలను విరాళం
జాతీయ మిర్చి టాస్క్ పోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివారెడ్డి

మంగపేట జనవరి 03(ప్రజా కలం ప్రతినిధి)

విద్యార్థిని విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన మండలంలోని అకినేపల్లి మల్లారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల విద్యాభ్యాసన సౌకర్యం కోసం యాభై వేల విలువైన ఇరువై బెంచ్ లను పాఠశాల విద్యార్థులకు విరాళంగా అందజేశారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తాను విద్యను అభ్యసించిన పాఠశాల పేద విద్యార్థుల సౌకర్యార్థం బెంచిలను బహుకరించటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి పుట్టి పెరిగిన ఊరు కోసం పాటుపడాలన్నారు పాఠశాల అభివృద్ధిలో తన భాగస్వామ్యం ఎప్పుడూ ఉంటుందని అంతేకాకుండా యాన్మార్ సంస్థ సహకారంతో పాఠశాలలో త్వరలో రక్షిత మంచినీటి వాటర్ ఆర్వో ప్లాంట్ ని మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు సాంబశివరెడ్డి ప్రకటించారు ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరించిన సాంబశివరెడ్డిని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోదెబోయిన నరసింహారావు ఉపాధ్యాయులు సరోజ రామ్ సింగ్ దుర్గాప్రసాద్ ప్రవీణ్ కుమార్ పఠాన్ అస్మా బేగం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ, వైకుంఠధామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

ఇబ్రహీంపట్నం జనవరి 3 (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని అమ్మక్క పేట గ్రామాల్లో పల్లె నర్సరీ మరియు వైకుంఠధామంను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నర్సరీ చెట్లను పరిశీలించి. రకరకాల పండ్ల పూల చెట్లను పెంచాలనిసూచించారు. వైకుంఠధామం పరిశీలించి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. మంచి మంచి పూల మొక్కలను పెట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్,డిపిఓ,రఘు వరుణ్,ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి కోసం మహిళలకు ప్రత్యేక శిక్షణ
-ఎమ్మెల్యే విజయరమణా రావు

పెద్దపల్లి,జనవరి 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ముస్లీం మహిళ కోసం పెద్దపల్లి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ శిభిరాన్ని శుక్రవారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు సందర్శించారు. కుట్టు మిషన్లను ముస్లీం మహిళలకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో నూతన డిజైన్లలో బట్టలను తయారు చేయడం ఎంతో అవసరమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా దుస్తులను వివిధ డిజైన్లలో తయారు చేసేందుకు ప్రత్యేక డిజైనర్ ను నియమిస్తానని చెప్పారు. ఇందుకోసం శిక్షణ తీసుకునేందుకు పట్టుదల,ఉత్సాహం మహిళలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప-సురేందర్,మున్సిపల్ కౌన్సిలర్లు నూగుళ్ళ మల్లయ్య, భూతగడ్డ సంపత్,తూముల సుభాష్,అమ్రీష్,సయ్యద్ మస్రత్,పెద్దపల్లి ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ముస్లీం నాయకులు,ముస్లీం మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

నూతన మండలం ఏర్పాటు చేయాలి

మల్లాపూర్ జనవరి 03 (ప్రజా కలం ప్రతినిధి) మల్లాపూర్ మండలం లోని కొన్ని గ్రామాలను కలుపుతూ మరో మండలం ఏర్పాటు చేయాలని మండలం లోని ఆయా గ్రామాల నాయకులు మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. మల్లాపూర్ మండలం భౌగోళికంగా జనాభాపరంగా చాలా పెద్దగా ఉందని పరిపాలన సౌలభ్యం కోసం గతంలో ఉన్న పంచాయతీ సమితి స్థానంలో మండలాలు ఏర్పాటు చేశారని కానీ మండల వ్యవస్థ వచ్చాక కూడా మల్లాపూర్ అతిపెద్ద మండలం గా ఉండడం వల్ల కొన్ని గ్రామాల ప్రజలకు ఇబ్బందులు అవుతున్నాయని దాన్ని దృష్టిలో ఉంచుకొని మరో మండల ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజోజు సదానందాచారీ, బక్కురి చింతామణి, తోర్తి పోచయ్య, పోతు శేఖర్, కొత్తపల్లి రాజేందర్, ఇట్టెడి శంకర్, జెడి ముత్యం, చెక్కపల్లి కిషన్ గౌడ్, అశోక్, గున్నల శ్రీనివాస్, కలాలి ధర్మరాజు లతోపాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్

ఇబ్రహీంపట్నం జనవరి 3(ప్రజా కలం ప్రతినిధి)మండల కేంద్రంలో పలు వార్డు లో ఇళ్లులేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలనిసూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబం లను గుర్తించి మంజూరు చేస్తాము అన్నారు. దగ్గర ఉండి వివరాలను నమోదు చేపించి త్వరితగతిన సర్వేని పూర్తి చేయాలని తెలిపారు .కలెక్టర్ వెంట, ఆర్డీవో, శ్రీనివాస్ డిపిఓ, రఘు వరుణ్ , ఎమ్మార్వో, ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

సరస్వతి విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్,జనవరి 03:(ప్రజాకలం ప్రతినిధి)మండలం లోని పెగడపల్లి గ్రామంలోని సరస్వతి విద్యాలయంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ సబ్బని ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయురాలుగా ప్రముఖ సంఘసంస్కర్తగా అణగారిన జాతుల అభ్యున్నతకే అలుపెరుగని పోరాటం చేసిన మహిళ విద్యాభివృద్ధి కోసం ఎన్నో పాఠశాలను తెరిచి మహిళలకు చదువు నేర్పించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలని సావిత్రిబాయి పూలేఅని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యాని విద్యార్థులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

గొల్లపెల్లి జనవరి 03 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని మల్లన్నపేట జిల్లాపరిషత్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా జరిగాయి.మహిళ ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, కుల వివక్ష, పితృస్వామిక పీడలపై పోరాడిన వీరనారి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికి పోరాడిన సావిత్రిబాయి పూలే గారి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రి బాయి పూలే గారి ఆశయాల సాధనకు కృషి చేయాలని సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే గారు పునాది వేశారని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు జమున , మహిళా ఉపాధ్యాయురాలు విజయ , స్రవంతి లును ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయలు ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి కర్ణాకర్ రాజేశం రవీందర్ బాలచంద్రుడు శరత్ చందర్ చంద్రశేఖర్ కుమారస్వామి నందయ్య రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు

జిల్లా ఎంపీఓల అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీనివాస్ కు శాలువాతో సన్మానం

ఎండపల్లి, జనవరి 03 : (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండల పంచాయత్ ఆఫీసర్ (ఎంపీఓ)ల జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గా వెల్గటూరు మండల ఎంపీవో జక్కుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా స్థానిక ఎంపిడివో కార్యాలయం లో శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి ఆధ్వర్యం లో వారికి సన్మానం చేశారు. అనంతరం మండలానికి ఇంచార్జి ఎంపిడిఓ పత్తి రవీందర్ కి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి డైరెక్టర్ జూపాక ప్రవీణ్ పోలోజు శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ లో భాగంగా స్టేట్ పవర్ లిఫ్టింగ్ లో 2 బంగారు పతకాలు 1 కాంస్య పతకం

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం జనవరి 03

సీఎం కప్ లో భాగంగా, ఎల్బీ స్టేడియంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 2వ తేదీ వరకు జరిగిన స్టేట్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు, రెండు బంగారు పతకాలు ఒక కాంస్య పతకం, సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. గెలుపొందిన క్రీడాకారుల్లో 66 కేజీల పురుషుల విభాగంలో మోడెం వంశీకి బంగారు పతకం, 57 కేజీల మహిళల విభాగంలో బట్టు శ్వేత కి బంగారు పతకం, 62 కేజీల విభాగంలో ఎస్కే రేష్మా కి కాంస్య పతకం వచ్చినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్, పరంధామ రెడ్డి రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షుడు, వి మల్లేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి (సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) మరియు పట్టణ ప్రముఖులు, పలు క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు, గాదె మాధవరెడ్డి, మరియు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు అభినందించడం జరిగింది.

సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుక

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం జనవరి 03:

స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మహాజన మహిళా సమైక్య, మాదిగ మహిళ సమైక్య ఎంఎంఎస్ ఆధ్వర్యంలో మదర్ ఆఫ్ ది నేషన్,చదువుల తల్లి సావిత్రిబాయి 193వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముందుగా ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి సాంఘిక సామాజిక విప్లవ కారిని సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ప్రముఖ హేతువాది సామాజిక ఉద్యమ నేత డాక్టర్ భాను ప్రసాద్, బహుజన నేత అంబేద్కర్ వాది ఈటె రాజేశ్వరరావులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మదర్ ఆఫ్ ది నేషన్, భారత జాతి మాత అని,భారత దేశంలో స్వదేశీ ఉద్యమ ప్రారంభకురాలని,దేశంలో తొలిసారిగా మహిళలకు పాఠశాలలు ప్రారంభించి చదువు చెప్పిన భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు.

వితంతు బ్రాహ్మణ గర్భవతి మహిళలకు ఆశ్రయమేర్పరచి పురుడుపోసి , ఓ వితంతువుకు పుట్టిన కొడుకునే స్వంత కొడుకుగా సాదుకున్న మాతృమూర్తి అని,బాల్య వివాహం , పరువు హత్యలను ఎదురించి కులాంతర వివాహాలు , వితంతు పునర్వివాహాలు నిర్వహించిన మార్గదర్శి అని కొనియాడారు.భర్త మహాత్మ జ్యోతిబా పూలే మరణాననంతరం దేశంలో తొలిసారిగా ఒక మహిళగా భర్త చితికి తనే స్వయంగా నిప్పు పెట్టి భర్త ఆశయాలను ముందుకు తీసుకెల్లిన ఆచరణశీలి అని గుర్తు చేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే. సావిత్రిబాయి పూలే దంపతుల జీవితం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలు ఆదర్శంగా తీసుకొని ప్రజా పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, ఉపాధ్యక్షురాలు కొచర్ల కుమారి, కొప్పుల నాగమణి, మండల అధ్యక్షురాలు గుండె సుహాసిని మాదిగ, తిప్పనపల్లి సమత మాదిగ,ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, కొప్పుల తిరుపతి మాదగ, మండల సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ,కోట ప్రభాకర్ మాదిగ,బొక్క రాంబాబు మాదిగ, దేవంగి రామచంద్రం మాదిగ, మండల అధ్యక్షుడు బొక్క వీనేష్ మాదిగ, కారుమంచి సతీష్ మాదిగ, తిప్పనపల్లి సతీష్ మాదిగ,మెడ్డర్ల లక్ష్మణ్ మాదిగ, మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురిజాల వెంకటేశ్వర్లు మాదిగ, ఇసంపల్లి ముత్యం మాదిగ, మర్మం చిట్టిబాబు, అలవాల తిరుపతి, బహుజన సంఘం నాయకులు ఏవి రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలి

ఆకస్మికంగా సబ్ సెంటర్ తనిఖీ చేసిన డి ఎమ్ అండ్ హెచ్ ఓ బృందం

మధిర జనవరి 3(ప్రజా కలం న్యూస్)

మధిర పల్లె దవఖానా నూతన భవన నిర్మాణం కోసం ముందుకు వచ్చిన పుతుంబాక రామ సీతమ్మ కుటుంబం సభ్యులు శుక్రవారం ఉదయం ఖమ్మంజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బానోత్ కళావతి బాయ్ వైద్య అధికారులు బృందం ఆకస్మిక%శీ%గా మండల పరిధి లోని పీహెచ్ సి దెందుకూరు క్రింద నడుస్తూన్న మహాదేవపురం పల్లె దవఖానా ను సందర్శించి నారు. దీనిలో అందుతున్న ఆరోగ్య సేవలు రికార్డులు పరిశీలన చేసి సిబ్బంది హాజరు తనిఖీ చేసి ప్రజలకు అందుబాటులో ఉండి సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలి అని సూచించారు. అదే విధంగా జంగాల బజారులో ప్రజలకు వివిధ సంచార ప్రాంతాలకు వారి వ్యాపారం నిమిత్తం వెళ్లి వస్తుంటారు. కనుక దీర్ఘ కాలిక వ్యాదులపై అవగాహన కల్గి ఉండాలని అదే విధంగా ప్రధాన ము గా టీబీ వ్యాది పై ప్రత్యేక అవగాహన కల్గి ఉండాలి అని వివరించి ఆరోగ్య పరివేక్ష కుడు లంకా కొండయ్య బృందం మధిర టీబీ యూనిట్ తరపున టీబీ అవగాహన క్లబ్ పెద్దలు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా టీబీ జబ్బుపై ప్రధాన మంత్రి టీబీ ముక్తా భారత్ అభియాన్ అవగాహన పోస్టర్ ను ఆవిష్కరణ కార్యక్రమం డిఎంహెచ్ఓ కళావతి బాయ్ పెద్దలు పుతుంబాక శ్రీ కృష్ణ ప్రసాద్ జిల్లా వ్యాది నిరోధక టీకాలు పోగ్రామ్ అధికారి డాక్టర్ చందు నాయక్ అసంక్రమిక వ్యాధులు నియంత్రణ పోగ్రామ్ అదికారి డాక్టర్ రామారావు చేతుల మీదుగా టీబీ బులిటెన్ ను ఆవిష్కరణ చేసినారు. అనంతరం గ్రామ ప్రజలు చే టీబీ రహిత సమాజం కోసం

ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని ప్రతిజ్ఞ చేయుంచినారు.

స్థలం, భవన నిర్మాణం కోసం ముందుకు వచ్చిన దాతలు

మహదేవపురం పల్లె దవఖానా కోసం స్థలం ఇచ్చి నూతన భవనం నిర్మాణం కోసం ప్రముఖ కాకతీయా కమ్మజన సంఘ సభ్యులు రైతు కూటింభికులు స్వర్గీయ పుతుంభక రామ సీతమ్మ పురుషోత్తం దంపతులకుమారులు చే పల్లె దావఖన భవన నిర్మాణం కోసం ముందుకు వచ్చారు ఈ స్థలం ప్రముఖులు శ్రీ కృష్ణ ప్రసాద రావు మాజీ సర్పంచ్ మొండెం వెంకయ్య పుతుంబాక హనుమాంత రావు ఆధ్వర్యంలో ఆ స్థలాన్ని డిఎంహెచ్ఓ కళావతి బాయ్ వైద్య బృందం చూసి పరిశీలన చేసినారు. ఈ కార్యక్రమం లో పీహెచ్ సి వైద్యులు డా. పృథ్వి రాజ్ ఎం ఎల్ హెచ్ పి ఐశ్వర్య ఎఎన్ఎమ్ సత్యవాణి, విజయకుమారి టీబీ యూనిట్ సిబ్బంది సందీఫ్, శివ ఆశ కార్యకర్తలు జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ పోగ్రామ్ అధికారి ఎమ్ దుర్గ పాల్గొని అయిష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లె దావఖన మహాదేవపుర%శీ% పని తీరును పరిశీలన చేసినారు.

మాతా సావిత్రిబాయి పూలే కి భారతరత్న అవార్డును ప్రకటించాలి

- తెలంగాణ ఉద్యమ్మకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె. వి.కృష్ణారావు

ఖమ్మం జనవరి 03(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నగరంలోని శుక్రవారం తెలంగాణ ఉద్యమకాల ఫోరం ఆధ్వర్యంలో మాతా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో నిర్వహించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె. వి.కృష్ణారావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా అధికారంగా ప్రభుత్వం ప్రకటించడం శుభ పరిమాణం అని సావిత్రిబాయి పూలే విద్యకు ఇచ్చిన ప్రాధాన్యత అలాగే ఆమె చేసినటువంటి త్యాగాన్ని గుర్తించి ప్రభుత్వ ఈ చర్య తీసుకుందని అన్నారు . జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని , ఆమెకు భారతరత్న అవార్డు ఇవ్వాలని , ప్రతి పాఠశాలలో , కళాశాలలో , ఆమె ఫోటో ను పెట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని , ఆమె జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం . బహుజనులంతా ఏకతాటిపై కి వచ్చి సావిత్రిబాయి పూలే దంపతులను ఆదర్శంగా తీసుకుని రాజాధికారం అనే అంతిమ లక్ష్యాన్ని చేరుకోవడానికి తమ వంతుగా ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలని ,బహుజన రాజాధికారం వచ్చినప్పుడే, మేమెంతో మాకు అంత వాటా వచ్చినప్పుడే సావిత్రిబాయి పూలే కి నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని తెలిపారు . ఈ కార్యక్రమంలో పెళ్ళూరి విజయ్ కుమార్ , గద్దె వెంకట్రామయ్య , వేంపటి నాగేశ్వరావు నాయుడు , ధామల్ల సత్యనారాయణ , బాసాటి హనుమంతరావు , దాస్ మహారాజ్ , రెడ్డెబోయిన వరలక్ష్మి , కామని అనంతలక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , ప్రణయ్ , సాయి , తదితరులు పాల్గొన్నారు .

సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు జనవరి 03 (ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలం పరిధిలోనే శుక్రవారం జక్కేపల్లి ఎస్సీ కాలనీలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషితో మంజూరైన 15 లక్షల అంతర్గత సీసీ రోడ్లు మంజూరు కావడం జరిగినది. పట్టి గ్రామంలో ఉన్న పనులను కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి శ్రీ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పలు సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొరవి వెంకటరత్నం, చాట్ల పరుశురాం, బాదావత్

రవి నాయక్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈగలపార్టీ నాగేశ్వరరావు గంట కృష్ణ, గంపల రాజేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్ బిసి భవన్ లో సావిత్రి బాయ్ పూలే 195వ జయంతి ఉత్సవాలు

హనుమకొండ జనవరి 3 ప్రజా కలం ప్రతినిధి హనుమకొండ రామ్ నగర్ బి.సి భవన్ లో బీసీ ఇంటెలెక్టుల్ ఫోరమ్ ఆధ్వర్యం లో సావిత్రి భాయ్ పూలె 195 వ జయంతి ని పురస్కరించుకుని జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూడా మాజీ చైర్మన్ మాస్టర్ జి విద్యా సంస్థల అధినేత సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ శ్రీమతి సావిత్రి భాయ్ పూలే సమాజానికి చేసిన సేవలను కొనియాడుతూ దేశం లోనే మొదటి బాలిక పాఠశాలను ప్రారంభించారని మహిళల హక్కుల కోసం నిరంతరం పాటు పడ్డారని మహిళలందరికీ వారు మొదటి గురువని కొనియాడారు. బండ వివేకానంద అడ్వకేట్ మాట్లాడుతూ అగ్రవర్ణాల అధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర మహిళాగా కొనియాడారు.గంగపురం వేణుమాధవ్ మాట్లాడుతూ ఒక రైతు బిడ్డగా, బలహీన వర్గాలకు చెందిన మహిళా గా తన భర్త జ్యోతి రావు పూలే అందించిన విద్య ఆధారంగా ఈ దేశానికే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా రాణించారని, మన తెలంగాణ రాష్ట్ర%శీ%లోని బోధన్,నిజామాబాద్ జిల్లాలలోని మున్నూరు కాపులు వారికీ దగ్గరి బంధువని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గుళ్ళపల్లి చిరంజీవ రావు,రాజు,సంయుక్త,గడ్డం భాస్కర్, దినేష్, డాక్టర్ రాజేంద్ర కుమార్,రవి, నాగరాజు,శివ,సరళ,సమతా,వైష్ణవి, ప్రత్యుష తదితరులు పాల్గొన్నారు.

బాలల సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ములుగు జిల్లా ప్రతినిధి,జనవరి 03 ప్రజా కలం:-

పత్తిపల్లి ఉన్నత పాఠశాలలోని ప్రతిభ బాలల సంఘం ఆధ్వర్యంలో దేశంలోని తొలి మహిళా ఉపాధ్యాయిని, ప్రగతిశీల భావాలు గల సంఘసంస్కర్త, స్వర్గీయ సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలల సంఘం గౌరవ అధ్యక్షులు సుతారి మురళీధర్ సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను క్లుప్తంగా... ఉపాధ్యాయునిగా, సంఘసంస్కర్తగా, విద్యావేత్తగా... ఆమె సమాజానికి అందించిన అవిరళ సేవలను విద్యార్థులకు తెలియజేసే విధంగా రూపొందించిన కరపత్రాన్ని పత్తిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయిని సి. ప్రేమ లత గారు ఆవిష్కరించి విద్యార్థులకు అందజేశారు. నేటి బాలికలే రేపటి నాయకులు, ఎప్పుడూ ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంతో ముందడుగు వేస్తే, విజయాలు మన వెంటే ఉంటాయని బాలికా లోకం గుర్తెరగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులైన, ప్రేమలత, రజిత గారలకు విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపి.. సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుని ప్రేమలత, ఉపాధ్యాయులు సుతారి మురళీధర్, వి. శ్రీనివాస్, ఎన్. రజిత, ఎస్. నరసింహ చారి, శివప్రసాద్, రజనీకాంత్ రెడ్డి, స్వామి పాల్గొని విద్యార్థులకు చక్కని సూచనలు ఇవ్వడం తో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

బత్తుల లక్ష్మి కాంతమ్మ దహన సంస్కారాలకు ఎమ్మెల్యే శిరీష దేవి ఆర్థిక సహాయయి

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక జనవరి 03: అల్లూరి సీతారామ రాజు జిల్లా,ఎటపాక మండలం కుసుమనపల్లి గ్రామంలో గురువారం రాత్రి గుండెపోటుతో బత్తుల లక్ష్మీ కాంతమ్మ మరణించారు.వారిది నిరుపేద కుటుంబం ఈ విషయాన్ని చింతూరు డివిజన్ పాస్టర్స్ చైర్మన్ పాస్టర్ ఉయిక పీటర్ సింగయ్య రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ,విజయ భాస్కర్ లకు దృష్టికి వారి సమస్య తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి దహన సంస్కారాలకు 5000 రూపాయలు అందించడం జరిగింది .ఆ ఆర్థిక సహాయాన్ని పాస్టర్ ఉయిక పీటర్ సింగయ్య చేతుల మీదుగా నగదును కూతురు బత్తుల నాగమణికి అందజేశారు.ఈ సందర్భంగా ఉయిక పిటర్ సింగయ్య మాట్లాడుతూ బత్తుల లక్ష్మి కాంతమ్మ కుటుంబం నీరు పేద కుటుంబం అని,ఆమె గుండె పోటుతో మరణించడం జరిగింది అని, ఆమె ఆర్థిక పరిస్థితిలను రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి,తెలుగు యువత నాయకులు మట్టం భాస్కర్ కి తెలియజేయడం జరిగింది అని వారు వెంటనే స్పందించి అంత్యక్రియలకు తక్షణ సహాయం కింద 5000వేల రూపాయలు పంపించడం జరిగింది అని వారికీ బత్తుల లక్ష్మి కాంతమ్మ కుటుంబం తరుపున, చింతూరు డివిజన్ పాస్టర్స్ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నని అన్నారు.

ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ఆనంతగిరి మండలం జనవరి 3(ప్రజకలం) స్త్రీల విద్య, అభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయిపూలే అని తహసిల్దార్ హిమబిందు ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు అన్నారు.మండల కేంద్రంలోని ఎంఆర్సి బిల్డింగులో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి అధికారులు పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ కులమత

భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి సావిత్రి బాయి పూలే అని కొనియాడారు.ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పులే అన్నారు.సావిత్రి బాయి పులే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా అనంతగిరి హై స్కూల్ హెచ్ ఎం ఎస్ కే సలీమా,ఖానాపురం హెచ్ఎం విజయరాణి, పాలవరం పీఎస్ హెచ్ఎం సీతామహాలక్ష్మి, అమీనాబాద్ పీఎస్ ఉపాధ్యాయురాలు ఉమాలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ టి వి రమేష్, మీరవళి, శేఖర్, మహిళ ఉపాధ్యాయురాలులు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి లో ఇంగ్లీష్ ఒలంపియాడ్ ఎల్లో క్యూస్షన్ పోటీలు

అనంతగిరి మండలం జనవరి 03(ప్రజాకలం) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ ఎల్లో క్యూస్షన్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పోటీల వల్ల విద్యార్థులు ఇంగ్లీష్ మాట్లాడే స్కిల్స్ పెరుగుతాయని కమ్యూనికేషన్ అభివృద్ధి చేస్తాయన్నారు విద్యార్థుల్లో నూతన తేజం కలుగుతుందని వారిలో సృజనాత్మకతను గుర్తించడానికి ఈ పోటీలు తోడ్పడుతాయని ఆయన చెప్పారు. అనంతరం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి విద్యార్థులు ఇలాంటి పోటీలు ఉత్తమ ప్రతిభను కనబరిచి మండలానికి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా ఉపాధ్యక్షులు పొనుగోడు కోటయ్య సారథ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎల్టా కన్వీనర్ చందర్రావు, ఆంగ్ల ఉపాధ్యాయులు లక్ష్మీనరసయ్య,తిప్పిరిశెట్టి, శ్రీనివాసులు,బొడ్డు హుస్సేన్,సైదులు, గోవిందరెడ్డి, నాగమణి,లక్ష్మీ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు

ఖమ్మంకు బదిలీ

సన్మానించిన ఎస్సై కొండలరావు, సిబ్బంది..

తల్లాడ జనవరి 3 (ప్రజా కలం న్యూస్): తల్లాడ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన ఆంజనేయులు ఖమ్మంకు బదిలీ అయ్యారు. సుదీర్ఘ కాలం పాటు ఇక్కడ పనిచేసిన ఆయన సాధారణ బదిలీలో భాగంగా ఖమ్మంకు వెళ్లారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయనను తల్లాడ పోలీస్ స్టేషన్లో ఎస్సై కొండలరావు, పోలీస్ సిబ్బంది శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శిల్డ్ ను బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటేశ్వరరావు, బాలాజీ, కృష్ణ, శేశి కుమార్, రంజిత్, లక్ష్మణ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ లో

26వ డివిజన్ లేదా?

- 26వ డివిజన్ కు కార్పొరేటర్ ఉన్నాడా?
- పదవీకాలం పూర్తికావస్తున్న కనపడని కార్పొరేటర్
- డివిజన్ లో అభివృద్ధి పనులన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి
- సిపిఐ నగర కార్యదర్శి కే. కనకరాజ్

గోదావరిఖని, జనవరి 03: (ప్రజా కలం ప్రతినిధి)
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ అభివృద్ధికి నోచుకోకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని పేరుకే పెద్ద ప్రాంతం అభివృద్ధి మాత్రం శూన్యంగా ఉందని మార్కండేయ కాలనీలోని సిద్ధి వినాయక వీధి నూతన రోడ్డు కోసం పాత రోడ్డున తవ్వి ఆరు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు రోడ్డు నిర్మించకపోవడం వలన ప్రజలు నడవలేక నరకయాతన పడుతున్నరని, వాహనదారులు నిత్యం పడిపోతూ గాయాల పాలవుతున్నారు. పన్నుల వసూలు మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి పనులపై లేదని సిపిఐ నగర కార్యదర్శి కే. కనకరాజ్ విమర్శించారు. శుక్రవారం స్థానిక 26వ డివిజన్ లోని మార్కండేయ కాలనీ సిద్ధి వినాయక వీధిలో రోడ్డును పరిశీలించిన అనంతరం డివిజన్ ప్రజలతో కలిసి మాట్లాడుతూ.. 26వ డివిజన్ కు కార్పొరేటర్ ఉన్నాడా అని ప్రశ్నించారు. గెలిచినప్పటి నుండి ఇప్పటివరకు డివిజన్ లో ఏ ఒక్క పనిని కూడా చేపట్టలేదని దానికి నిదర్శనమే సిద్ధి వినాయక వీధి అని ఆయన పేర్కొన్నారు. మార్కండేయ కాలనీలో దాదాపు అన్ని వీధుల్లో రోడ్ల పరిస్థితి ఇలాగే దాపురించాయని వర్షాకాలమైతే ప్రజల అవస్థలు వర్ణనాతీతమని. అయినప్పటికినీ మున్సిపల్ అధికారులు కానీ, ఎన్నికైన ప్రజాప్రతినిధులు గాని పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. లక్ష్మీ నగర్ తర్వాత అత్యధికంగా పన్నుల రూపకంగా 26వ డివిజన్ ప్రజలు లక్షలాది రూపాయలు చెల్లిస్తున్నారని, ప్రజలు చెల్లించిన పన్నులతో డివిజన్ లోని అభివృద్ధి పనులు చేపట్టకుండా ఇతర పనులకు కేటాయించి వాడుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. రామగుండం మున్సిపాలిటీకి కమిషనర్ గా వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ తక్షణం స్పందించి డివిజన్ లో పర్యటించాలని,అనేక సమస్యలతో సతమతమవుతున్న ప్రజల ఇబ్బందులను నివారించాలని ఈ సందర్భంగా కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా నాయకురాలు మడి కొండ ఓదేమ్మ,రేణుక,నర్మద,బస్తీ పెద్దలు కిషోర్,రమేష్,కమలాకర్,శ్రీధరాచారీ, రాధ,మల్లయ్య, పోషం తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ యూనివర్సిటీ లో సావిత్రిబాయి పూలే వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ జనవరి 3 ప్రజా కలం ప్రతినిధి

కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం ఇంచార్జి ఆరేగంటి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు కేయు ఎస్డిఎల్ సి ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'గా ప్రకటించినందుకు తెలంగాణ ప్రజలు గర్వపడాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధి కోసం పాటు పడుతుందని,ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం బీసీ కుల గణన పూర్తి చేసి,బీసీలకు స్థానిక సంస్థలు 42% రిజర్వేషన్లు ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు.మహిళా అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి,కుల వివక్ష పైన అలుపెరగని పోరాటం చేసిన మహిళా ఉద్యమరాలు,సామాజిక సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని సావిత్రిబాయి ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా' ప్రకటించడం హర్షించదగ్గ విషయమని మహిళా ఉపాధ్యాయులకు ఎంతో గర్వకారణమని

అన్నారు.బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రకటించడం పట్ల బీసీ సమాజం హర్షం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ మల్లారెడ్డి,బీసీ సెల్ డైరెక్టర్ ఆకుతోట శ్రీనివాస్,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్,కేయు పాలకమండలి సభ్యులు డా.చిర్ర రాజు గౌడ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బచ్చు ఆనందం,బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్,రీసెర్చ్ స్కాలర్ సోమరాజు,బీసీ విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు శాగంటి సుమన్ రాజ్, మహిళా కన్వీనర్ జాహ్నవి, ఉపాధ్యక్షులు జిర్కవల్లి రత్నం,గణేష్ , అజయ్ సింగ్,తరుణ్,కోశాధికారి రవితేజ,కార్యవర్గ సభ్యులు హర్షవర్ధన్,కోఆర్డినేటర్ వేణు,నితిన్ తదితరులు పాల్గొన్నారు.

డఫోడిల్స్ సి.బి.యస్.సి పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

మహిళా సాధికారతే సావిత్రిబాయి పూలే ఆశయం

బాలికల సాధికారత రేపటి మహిళా సాధికారతకు పునాది

డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్

నర్సంపేట జనవరి03,ప్రజాకాలం

మహిళా సాధికారతే సావిత్రిబాయి పూలే ఆశయమని ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.సి పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ని ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ భారతదేశంలో సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని వారు బాలికల చదువుకోరకు తన భర్త మహాత్మ జ్యోతిబాపూలే తను చదువు నేర్చుకుని. బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి బాలికల చదువు నేర్పిన ఘన చరిత్ర ఉందని, సావిత్రిబాయి పూలే స్ఫూర్తిని తీసుకోవాలని ఆయన సూచించారు. బాలికల చదువు ప్రాధాన్యతను వారి ఎదుగుదల, భవిష్యత్తు గురించి నేటి బాలికల సాధికారత రేపటి మహిళా సాధికారతకు పునాది వంటిదని ఆయన

అన్నారు. బాలికల చదువు కొరకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు.కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,కో ఆర్డినేటర్ శశికల,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, మహిళా ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

- ఎంపీడీవో గుండె బాబు

కమలాపూర్ : హనుమకొండ జిల్లా కమలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో రోడ్ల పరిశుభ్రత, శానిటేషన్ నిర్వహణ, డ్రైనేజీ కాలువల క్లీనింగ్, డ్రైనేజీ కాలువలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడం లాంటి పనులను చేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల పనితీరును గమనించడానికి కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్లు ప్రతి రోజు ఉదయాన్నే రోడ్లను ఊడవడం, డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయడం,
డ్రైనేజీ కాలువలలో పేరుకుపోయిన మట్టి, చెత్తాచెదారాన్ని తొలగించాలని, పంచాయతీ కార్యదర్శి మల్టీపర్పస్ వర్కర్ల చేత సమయాను గుణంగా పని చేయించాలని సూచించారు. శానిటేషన్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యద ర్శుల పై, పని విషయంలో మల్టీపర్పస్ వర్కర్లు అలసత్వం ప్రదర్శించిన వారి పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యద ర్శులు మల్టీ పర్పస్ వర్కర్లు ఏయే వార్డుల్లో ఏ సమయంలో ఏం పనులు చేస్తున్నారో ఆ పనికి సంబంధించిన ఫోటోలు, పూర్తి వివరాలు మండల కార్యాలయానికి ప్రతిరోజు పంపాలని ఈ సందర్భంగా ఎంపీడీవో ఆదేశించారు.

మహిళా హక్కుల ఉద్యమ కెరటం సావిత్రీబాయి ఫూలే

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

మహిళా సాధికారతకు పర్యాయపదం సావిత్రీబాయి ఫూలే అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం సావిత్రీబాయి ఫూలే 194వ జయంతిని పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ హైదరాబాద్ జూబ్లిహిల్స్ లోని వారి నివాసంలో పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. మహిళల పై తీవ్ర అణచివేత, వివక్ష కొనసాగుతున్న ఆ కాలంలోనే మహిళలకు విద్య కోసం, స్త్రీజాతి విముక్తి కోసం పోరాడి ధీరవనితగా సావిత్రీబాయి ఫూలే ఖ్యాతిగడించారని మంత్రి అన్నారు. అనాథ పిల్లలు, స్త్రీలకు శరణాలయాలు, ఆశ్రమాలు నెలకొల్పడంతో పాటు సాంఘిక దురాచారాల నిర్మూలనకు, సమాజ ఉద్ధరణకు తన జీవితాన్ని అర్పించిన త్యాగశీలిగా ఈ ప్రపంచం సావిత్రీబాయి ఫూలేని సదా గుండెల్లో పెట్టుకుంటారని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు స్వేచ్ఛ లభిస్తే ఈ ప్రపంచానికి బానిసత్వం నుండి విముక్తి లభించినట్టేనని భావించిన కాంగ్రెస్ పార్టీ ఆది నుండి వారికి సమాన అవకాశాలు, సాంఘిక, ఆర్థిక, రాజకీయ హక్కులను కల్పించేందుకు కట్టుదిట్టమైన కార్యాచరణను అమలు చేస్తున్నదని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవలంబించిన విధానాలే నేడు స్త్రీలు అన్ని రంగాల్లో రాణించేందుకు భూమికను ఏర్పరిచాయని స్పష్టం చేశారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల స్వయం సాధికారత దిశగా అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని తెలిపారు. సావిత్రిబాయి ఫూలే జయంతిని తెలంగాణ రాష్ట్రంలో మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరపాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించడం పట్ల మంత్రి సురేఖ హర్షం వ్యక్తం చేశారు. స్త్రీవాదం పట్ల, మహిళల అభ్యున్నతి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికికున్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని అన్నారు.

మట్టా దయానంద్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత గణేశుల రవి..

తల్లాడ జనవరి 3 (ప్రజా కలం న్యూస్): సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ దంపతులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూతనకల్లు నేత గణేశుల రవి కలిశారు. ఆయన ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు శుక్రవారం సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి డాక్టర్ దయానంద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయిని కలిసి కొద్దిసేపు మాట్లాడారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిన్నెర శీను, వంగూరు భూషణం, నల్లగొండ శంకర్, సుధాకర్ , తదితరులు ఉన్నారు.

రాయల రాము ఆధ్వర్యంలో తల్లాడలో ఘనంగా మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు..

- భారీగా రక్తదానం చేసిన యువకులు, శిబిరం విజయవంతం..

- హాజరైన మండల కాంగ్రెస్ నేతలు..

తల్లాడ జనవరి 3 (ప్రజా కలం న్యూస్): తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్

పార్టీ నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలను శుక్రవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేకును ఆయనతోపాటు తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, తుమ్మలపల్లి రమేష్, కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి, దగ్గుల రఘుపతి రెడ్డి, దుండేటి వీరారెడ్డి, వేమి రెడ్డి కృష్ణారెడ్డి, జక్కంపూడి కిషోర్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారీగా హాజరైన యువకులు రక్తదానాన్ని చేశారు. అనంతరం రాయల రాము మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గాన్ని ఏడాదిలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మిగతా గ్యారంటీలను కూడా అమలు చేసి అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీవెల కృష్ణయ్య, మారెళ్ళ మల్లికార్జునరావు, సామినేని రామ అప్పారావు, గోవిందు శ్రీనివాసరావు, తాళ్ల జోసెఫ్, కటికి కిరణ్ కుమార్, మూకర ప్రసాదు, తాళ్ల వెంకటేశ్వర్లు, వెంకటాచారి, తడికి మల్ల వెంకటేశ్వర్లు, పొన్నం కృష్ణయ్య, అయినాల నరసింహారావు, కోసూరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

దళిత కుటుంబం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య డిమాండ్

ప్రజాకలం ప్రతినిధి మణుగూరు జనవరి 03:డిసెంబర్ నెల 30వ తేదీన మణుగూరు మండలం సమితి సింగారం గ్రామంలో కొంతమంది దుండగులు దళిత కుటుంబం పై విచక్షణ రహితంగా దాడి చేయడం జరిగింది. దళిత కుటుంబం పై దాడి చేసిన దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు మణుగూరు మండలం సందర్శింగారం గ్రామంలో బాధిత దళిత కుటుంబాన్ని దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ముద్దా పిచ్చయ్య మాట్లాడుతూ... నిరుపేద దళిత కుటుంబానికి చెందిన దళితులను అన్యాయంగా అక్రమంగా వారు నివసిస్తున్న ఇంటి పైకి వెళ్లి గడ్డపారతో ఇంటిని ధ్వంసం చేసి దళిత మహిళపై దాడి చేయడం చాలా దారుణం. దళితులపై ఇటువంటి దాడులు భవిష్యత్తులో జరగకుండా అధికారులు తక్షణం స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది.అదేవిధంగా దళిత కుటుంబానికి దళిత సంక్షేమ సంఘం అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

స్త్రీ విద్యకు పునాది వేసిన సావిత్రిబాయి ఫూలే - డాక్టర్ పద్మజ

ధర్మసాగర్ : ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలుర ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలతో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా పాఠశాల ఇన్చార్జ్ ధర్మ ప్రకాష్ అధ్యక్షతన "బాలిక విద్య నేటి సమాజ అవసరం" అనే అంశాల సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో కీలక ఉపన్యాసం చేసిన డాక్టర్ పద్మజ మాట్లాడుతూ నేడు బాలికలు అధిక సంఖ్యలో విద్యావంతులు అవుతున్నారంటే దానికి తొలి పునాదులు వేసిన ఘనత సావిత్రిబాయి పూలేదే అన్నారు. మహిళా సమానత్వ సాధన దిశగా సమాజాన్ని మరింత ముందుకు నడిపేలా మనమంతా కృషి చేయాలని అన్నారు.పాఠశాల మహిళా ఉపాధ్యాయులు కవిత, పద్మజ, రాజమ్మ ,కిరణ్మయి ,ప్రసన్న లను విద్యార్థులు ఉపాధ్యాయులు సన్మానించారు.ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా సురేషు రామకృష్ణ లు, వ్యవహరించారు.

వెంకన్న సన్నిధిలో వైభవోపేతంగా దీపోత్సవం

మల్కాజిగిరి,జనవరి03, (ప్రజా కలం ప్రతినిధి)

ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వేకువ జామునే స్వామి వారికి ప్రాతః కాల ఆరాధన ఇత్యాది పూజా కార్యక్రమాలను అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు,తులసి వెంకట రమణా చార్యులు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ

కార్యనిర్వహణఅధికారి ఎ బి రవీంద్రరెడ్డి తెలిపారు.గోదాదేవి అమ్మవారు రచించిన పాశురాలను విన్నవించారు.పాశురం లో భాగంగా 19 వ పాశురం కుత్తు విళక్కెరియ క్కోట్టుక్కాల్ కట్టిల్ మేల్ మెత్తెన పచ్శయనత్తిన్ మేలేరి కొత్తలర్ పూఙ్ఙళల్ నప్పిన్నై కొంగైమేల్ వైత్తుక్కిడన్ద మలర్ మార్పా ! వాయ్ తిరవాయ్ మెత్తడఙ్ఙణ్ణినాయ్ నీ యున్మణాలనై ఎత్తనైపోదుమ్ తుయిలెళ వొట్టాయ్ కాణ్ ఎత్తనై యేలుమ్ పిరివాత్త గిల్లాయాల్ తత్తువ మన్రుత్తకవేలో రెమ్బావాయ్. అను పాశురం విశేషం సందర్భంగా దాదాపు 3000 దీపాలతో ఘనంగా దీపోత్సవంను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనంద్ బాగ్ నివాసి ఉపాధ్యాయురాలు ఆర్టిస్ట్ శైలజ త్రివిక్రమ అవతారం రంగవల్లి చిత్రంను గీశారు,ప్రత్యేక ఆకర్షణగా భక్తుల మన్ననలు పొందినారు.ఈ కార్యక్రమంలో,ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్ భక్తులు జోగేష్ కుమార్,ముకేష్ ,సుధాకర్ శ్రీనివాస్ శర్మ,వరదరాజు దేవి జయశ్రీ సుధారాణి రేఖ, లలిత జయంతి,ఆర్ ఎస్ మూర్తి మంగళ శేఖర్ సాయిరాం తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మనం తినే ఆహారంలోనే ఆరోగ్యం దాగి ఉంది

క్రమశిక్షణ, నైతిక విలువలు విద్యార్థులకు నేర్పించాలి. జిల్లా సెక్రోరియల్ అధికారి రామస్వామి.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 03. సమతుల పౌష్టికాహారంతోనే విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు క్రమశిక్షణ నైతిక విలువలతో కూడిన విద్యాబోధన అందించాలని జిల్లా సెక్రెటరీ అధికారి రామస్వామి మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 194 జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఫుడ్ ఫెస్టివల్ (పౌష్టికాహార పండగ) నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం మనం తినే ఆహార పదార్థాలలోనే మన ఆరోగ్యం దాగి ఉంది. ఈ విషయాన్ని పిల్లలందరికీ తెలియజేయడానికి వివిధ రకాలైనటువంటి మూడువందలకు పైగా వంటకాలను పిల్లలచే వారి తల్లిదండ్రుల సహాయంతో తయారు చేయించి కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, విటమిన్స్, జంక్ ఫుడ్ లకు సంబంధించిన పౌష్టికాహారలు పండుగలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది.

గత నాలుగు సంవత్సరాల నుంచి పాఠశాల అభివృద్ధికి సహాయపడిన ఆస్ట్రేలియా ఎన్నారై దంపతులు వుడెం విజయలక్ష్మి - మైపాల్ రెడ్డి, సింగపూర్ ఎన్నారై దంపతులు జంగం సారిక - ప్రవీణ్ గౌడ్, నరేందర్ రెడ్డి పాఠశాలకు విచ్చేసి 1000 నోటుబుక్స్, పలకలు, పరీక్ష ప్యాడ్లు, రెండు గ్రీన్ బోర్డ్స్, కంప్యూటర్ సిపియు, ఎంఈఓ కార్యాలయానికి డిజిటల్ గడియారం, తల్లిదండ్రులు లేని కస్తూరి చరణ్, కస్తూరి రిత్వికలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వీరితోపాటు గ్రామ యువకులు కూడా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు.

సావిత్రిబాయి పూలే లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి సహకరించిన ఎన్నారై దంపతులకు ఇతర దాతలకు పాఠశాల తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, నాగరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాధ, పిఆర్టియు మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, రాజగోపాల్ రెడ్డి, నిర్మల మేరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఉపాధ్యాయులు వంశీకృష్ణ, మల్లికార్జున్, స్రవంతి, మంజుల, శృతి, పంచాయతీ కార్యదర్శి పరమేశ్వర్, గ్రామస్తులు ఆంజనేయులు, మల్లేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేను నేటి సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలి

-అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే

-కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి, జనవరి 03, ప్రజా కలం ప్రతినిధి:

సావిత్రిబాయి పూలే జీవితాన్ని నేటి సమాజం ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి పథంలో పయనించాలని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు, సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం నాడు తన కార్యాలయంలో వేడుకలు నిర్వహించి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని మొదటి మహిళ ఉపాధ్యాయుల్లో సావిత్రిబాయి పూలే ఒకరని, ఆమె గొప్ప సంఘ సంస్కర్త, కవి అని అన్నారు. ఆమె భారత దేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా పరిగణించబడుతుందని గుర్తు చేశారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కులమాతాబేధాలు లేకుండా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని ఆధునిక విద్య ద్వారా స్త్రీ విముక్తికి పాటుపడిందని, సావిత్రిబాయి పూలే తన జీవితాంతం ప్రజల కోసమే బ్రతికారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మ, బాబురావు, నసీరుద్దీన్, కిరణ్ నాయుడు, గిరి నాయుడు, రాజేందర్, శ్రీధర్ చారి, పిడికిటి గోపాల్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

దేశ చరిత్రలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 03.

భారతదేశంలోనే మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3న మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వ అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ కాలంలో భారతదేశంలో మహిళలను వంటింటికి మాత్రమే పరిమితం చేశారు. సావిత్రిబాయి పూలే కృషి వలన ప్రస్తుతం మహిళలు అంతరిక్షంలోకి కూడా వెళ్లగలుగుతున్నారు. మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాలలో సమానంగా రాణించగలుగుతారు. మహిళలకు చదువు నిరాకరించిన రోజులలో అగ్ర కులాల నుండి ఎన్నో అవమానాలను ఎదుర్కొని పట్టుదలతో తన భర్త జ్యోతిరావ్ పూలే సహకారంతో విద్య నేర్చుకొని ఉపాధ్యాయురాలిగా శిక్షణ పొంది 1848 సంవత్సరంలో దేశ చరిత్రలో మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా పూణేలో మొదటి ఉచిత పాఠశాల స్థాపించి మహిళలను విద్యావంతులుగా చేశారు. ఆ రోజుల్లో శూద్రుల విద్యకొరకు హంటర్ కమిషన్ కి మొదటి విజ్ఞాపన పత్రం ఇచ్చి మనకి విద్య అందేలా పోరాటం చేసిన పుణ్య దంపతులే మహాత్మా జ్యోతీరావుపూలే, సావిత్రిభాయి ఫూలే. ప్రజలంతా నిజమైన చరిత్ర తెలుసుకుని నిత్యం చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. విద్యాభివృద్ధికి, మహిళ అభ్యున్నతికి, సమాజ చైతన్యానికి ఏమాత్రం కృషి చేయని వ్యక్తుల పేరు మీద ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం బడుగు బలహీన వర్గాల పట్ల మనువాద ఆధిపత్య కులాల కుట్ర అన్నారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొని అనాధలు, నిరుపేదలు, ప్లేగు వ్యాధిగ్రస్తులు, మహిళలకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉత్తమ గురువు సావిత్రిబాయి పూలే అన్నారు. జనవరి 3 సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వమే అధికారికంగా

నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జర్నలిస్ట్ కనక స్వామి, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు కిరణ్, నవీన్, ప్రశాంత్, భాను ప్రసాద్, మహేష్, కనకయ్య, నిఖిల్, బన్నీ, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ పట్టణంలో పోలీసు బైక్ ర్యాలీ

ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరి

ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి

గజ్వేల్:03 జనవరి 2025 (ప్రజా కలం ప్రతినిధి)

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ డా. అనురాధ ఆదేశానుసారం గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, సిబ్బందితో కలిసి గజ్వేల్ పట్టణంలో హెల్మెట్ ర్యాలీ ప్రభుత్వ దవాఖాన నుండి ఇందిరా పార్క్, పిడిచేడ్ రోడ్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. దవాఖాన చౌరస్తా వద్ద హెల్మెట్ గురించి అవగాహన నిర్వహించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారికి పూలదండలు వేసి హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా, కృంగదీస్తుందని తెలిపారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపినచో ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి పాలకవర్గం కట్టిన కఠిన రెండు వేల ఇల్లు ఎక్కడో చూపించాలి

ఇండ్లు లేని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తారా...

బిఆర్ఎస్ ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు డా" పత్యా నాయక్

ఆమనగల్, జనవరి 03,(ప్రజా కలం)

కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీలో గత మున్సిపలిటి ఎలక్షన్ లో భాగంగా ఇండ్లు లేని పేదలకు 2 ప్రధానమంత్రి ఆవాస్ యోజన స్కీమ్ లో భాగంగా 2000 ఇండ్లు మంజూరు చేపిస్తామని.ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టి కరపత్రాలను బిజెపి నాయకులు పంచడం జరిగింది. అప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉంది ఇప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉంది కానీ బిజెపి మున్సిపల్ పాలకవర్గం చివరి దశకు చేరుకున్న ఇప్పటివరకు పేదలకు ఇండ్లు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని బిఆర్ఎస్ ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు డా" పత్యా నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మున్సిపాలిటీ కమిషనర్ కి బిజెపి పాలకవర్గం కట్టిన కఠిన రెండు వేల ఇల్లు ఎక్కడో చూపియమని ఆమనగల్ ప్రజల పక్షాన ఈరోజు ఆమనగల్ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఎంగలి రఘు మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్,,మాజీ వార్డ్ నెంబర్ వస్పుల సాయిలు, యూత్ వింగ్ ప్రెసిడెంట్ డేరంగుల వెంకటేష్, ఎనుమల్ల రమేష్, చంద్రు నాయక్,మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, సైదులు గౌడ్, కొమ్ము ప్రసాద్, వస్పుల రంజిత్ ,జగన్, లండం యాదయ్య, వరికుప్పల గణేష్, మహేష్ నేత, బయ్య దేవేందర్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

విద్యాభివృద్ధికి కృషిచేసిన మహోన్నత మూర్తి సావిత్రిబాయి పూలే

-చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు డా" పత్యా నాయక్ -

మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్

అమన్గల్, జనవరి 03, (ప్రజా కలం)

మహిళాభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి, వారి విద్యాభివృద్ధికి కృషిచేసిన మహోన్నత మూర్తి సావిత్రిబాయి పూలే అని పత్య నాయక్ అన్నారు.

అమంగల్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు నిర్వహించిన సందర్భంగా సావిత్రిబాయి పూలె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఎంగలి రఘు మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్,,మాజీ వార్డ్ నెంబర్ వస్పుల సాయిలు, యూత్ వింగ్ ప్రెసిడెంట్ డేరంగుల వెంకటేష్, ఎనుమల్ల రమేష్, చంద్రు నాయక్, మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్,మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, సైదులు గౌడ్, కొమ్ము ప్రసాద్, వస్పుల రంజిత్ ,జగన్, లండం యాదయ్య, వరికుప్పల గణేష్, మహేష్ నేత, బయ్య దేవేందర్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

అట్టహాసంగా TPJMA క్రీడా సంబురాలు..

హనుమకొండ జనవరి 3 ప్రజా కలం ప్రతినిధి

తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని కళాశాలల కరస్పాండెంట్స్ కి ఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజ్ స్టేడియంలో క్రికెట్ పోటీలు జరిగాయి. TPJMA ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన ఈ క్రీడ పోటీలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. అనునిత్యం విద్యార్థిని విద్యార్థులకు చక్కటి విద్యనందిస్తూ,ఎంతోమందికి ఉపాధిని కల్పిస్తూ అనేక సమస్యలను పరిష్కరిస్తూ తీరిక లేకుండా ఉన్నటువంటి TPJMA యాజమాన్యం ఈ మూడు రోజులపాటు క్రీడలలో ఉత్సాహంగా పాల్గొననున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా TPJMA ఈ క్రీడలను ప్రోత్సహిస్తూ అన్ని కళాశాలల యాజమాన్యాలతో కలసిపోతు తమ మధ్య ఉన్నటువంటి ఐకమత్యాన్ని ప్రదర్శిస్తున్నారు.అంతేకాక ఈ క్రీడల వల్ల మానసిక ఆనందాన్ని పంచడమే కాక,స్నేహపూర్వక వాతావరణం లో ముందుకు సాగుతున్నారు.

ప్రతి సంవత్సరం అన్ని కళాశాలల యాజమాన్యాలను ఏకతాటిపైకి తిసుకోవచ్చి,సంఘం ను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్న TPJMA బాధ్యులను అందరు అభినందించారు.ఈ కార్యక్రమాన్ని వరంగల్ డి.ఐ.ఈ.ఓ.శ్రీధర్ సుమన్ హనుమకొండ డి.ఐ.ఈ.ఓ.గోపాల్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వరద రెడ్డి, ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి.తిరుపతి రెడ్డి,సంఘ సభ్యులు కుమార్ ,రాజు ,అశోక్ రెడ్డి,సురేందర్ రెడ్డి అన్ని కళాశాల యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు

హైదరాబాద్, జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి):

హైదరాబాదు లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే జయంతిని జనవరి 3న ఆమె గౌరవార్థం తెలంగాణ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకోవడం, ఈ రోజును ఏటా "మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం"గా జరుపుకోనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేశారు.అంధకార భారతావనిలో మెరిసిన వేగుచుక్క సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. ఆమె బాలికా విద్యను ప్రోత్సహించి సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపడానికి కృషి చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,తెలంగాణ మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్, బండారి రాజు,కల్పన తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రోజాదేవి రంగారావు

కూకట్ పల్లి, జనవరి 03, ప్రజా కలం ప్రతినిధి:

నూతన సంవత్సరం సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు.

జిల్లా అదనపు కలెక్టర్ ను కలిసిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ...

ఎల్లారెడ్డి జనవరి 3 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ శుక్రవారం కామారెడ్డి జిల్లా ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ ను శాలువతో సన్మానించి, 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు ఎల్లారెడ్డి మాజీ జడ్పీటీసీ సామెల్, వెల్లుట్ల మాజీ సర్పంచ్ గంట రాజేశ్వరి సాయిలు, తదితరులు ఉన్నారు..

తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

ఎల్లారెడ్డి జనవరి 3 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించు కుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను

ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రిన్సిపాల్ మహమ్మద్ రఫత్ , ఉపాధ్యాయులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉపాధ్యాయులకు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ సి బాలరాజ్, ఉపాధ్యాయులు మంజుర్ ఖాన్ , ప్రవీణ్ కుమార్, ఖాజా,నాగరాజు, దత్తాత్రేయ, నవీన్ కుమార్, శివ ప్రసాద్, ఫర్హాన , రిజ్వాన, శ్రీదేవి, అనురాధ, బాలమనీ, సయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకుల పాఠశాల తనిఖీ చేసిన ఎంపీడీవో ప్రకాష్

ఎల్లారెడ్డి జనవరి 3 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలను శుక్రవారం ఎల్లారెడ్డి ఎంపీడీవో ప్రకాష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పరిసరాలను, తరగతి

గదులను, డార్మెటరీని, మరుగుదొడ్లను పరిశీలించారు. అంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం, గుడ్లు, చికెన్, పండ్లు,ఇతర స్నాక్స్ ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లో కూరగాయలు, పప్పులు, ఇతర ఆహార పదార్థాలు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహమ్మద్ రఫత్, ఎస్ ఎల్ సి బాలరాజు, ప్రవీణ్ కుమార్, మంజూరు, ఖాజా, సంతోష్ ,సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 03.

ప్రభుత్వ జూనియర్ కళాశాల దౌల్తాబాద్ లోని కళాశాల ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ శ్రీ మధు శ్రీవాత్సవ మాట్లాడుతూ దేశంలోని మహిళల పట్ల జరుగుతున్న అనాగరిక సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి సావిత్రిబాయి పూలే చేసినటువంటి కృషి కొనియాడుతూ ఆమెను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉపన్యాసించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకురాలు అయినా భాగ్యమ్మ అమూల్యలను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ నిర్వాహకులు యూనిట్ ఎం.మంగతా నాయక్ ఎన్ఎస్ఎస్ యూనిట్, ఏం.సంపత్ కళాశాల మహిళా అధ్యాపకురాలు భాగ్యమ్మ, రాజు, సుధాకర్, లక్ష్మీనారాయణ, శివకుమార్, శ్రీనివాస్, పవన్ కుమార్, అమూల్య తదితరులు పాల్గొనడం జరిగింది.

ప్రమాదవశాత్తు చెరువులో పడి గిరిజన మహిళ మృతి

ఎల్లారెడ్డి జనవరి 03 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని జానకం పల్లి ఖుర్దు తండాకు చెందిన మెగావత్ అన్సీ బాయి () గురువారం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అన్సీ బాయి ఈనెల రెండవ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ఆవులను మేపడానికి గ్రామ శివారులోకి వెళ్ళింది. సాయంత్రం అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆమె ఆచూకీ కోసం భర్త వసురం చుట్టుపక్కల ఎంతగానో వెతికాడు, అయినా ఆమె ఆచూకీ లభించలేదు.

శుక్రవారం ఉదయం ఆరు గంటలకు గ్రామ శివారులోని రామసముద్రం చెరువులో అన్సి బాయి శవం నీటిపై తేలి కనబడింది. ఈ సమాచారం అందుకున్న ఆమె కుటుంబ సభ్యులు చెరువు వద్దకు వెళ్లి కన్నీరు మున్నీరుగా విడిపించారు. అనంతరం ఆమె భర్త వసురం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవాన్ని పోస్టుమార్టం ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

తన భార్య మరణం పై తనకు ఎలాంటి అనుమానం లేదని, పశువులను నీళ్ళు త్రాపించేందుకు తోలుకేళ్లే క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి ఈతరాక మునిగి చనిపోయిందని వసురం తెలిపాడు. అతడి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జడ్పీ జిహెచ్ఎస్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ఎల్లారెడ్డి జనవరి 3 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలలో ఉన్న 27 మంది మహిళ ఉపాధ్యాయులను శాలువా లతో ఘనంగా సన్మానించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయుని సావిత్రి బాయి పూలే సంఘ సంస్కరణలు మహిళా అభ్యున్నతికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. అలాగే ఆమె విద్యార్థులకు చేసిన సేవలు స్మరించుకున్నారు. సుమారు 150 సంవత్సరాల క్రితం బాలికలకు సరైన విద్యా సౌకర్యాలు లేని రోజులలో చాలా ధైర్యంగా బాలికలకు ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటు చేసి వారిని విద్యావంతులుగా తయారు చేయడంలో సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ సావిత్రిబాయి పూలే గురించి పాట పాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏవీఎం వెంకటేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీకి బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వండి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పడాల మల్లేశం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 03.

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి పదవి బీసీకి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పడాల మల్లేశం సూచించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయ ఉనికి కోసమే కల్వకుంట్ల కవిత బీసీ నినాదం ఎత్తుకున్నారని మండిపడ్డారు. పదేళ్లలో బీసీలకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు కొత్తగా న్యాయం చేస్తానంటే నమ్మేందుకు బీసీ బిడ్డలు అమాయకులుకాదని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలను వంచించడమే కాకుండా, వారికీ న్యాయంగా అందాల్సిన నిధులను కూడా డైవర్ట్ చేసిందని చెప్పారు. పవర్ పోయిన తర్వాత కపట ప్రేమ చూపుతూ కల్వకుంట్ల కుటుంబం ప్రజలను మోసం చేసేందుకు మొసలికన్నీరు కారుస్తోందని విమర్శించారు. బీసీలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్ కు బీసీలు గుర్తుకురావడం విచిత్రంగా ఉన్నదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల గొంతు కోసిన చరిత్ర బీఆర్ఎస్ దని అన్నారు.

'బీసీలంతా ఈ కుట్రలను గమనించి బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కోసం పెద్ద పీట వేస్తుంటే, బీఆర్ఎస్ కు నచ్చడంలేదని అందుకే ఈ దొంగ దీక్ష పేరిట డ్రామాలు మొదలు పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రతిభా పరీక్ష, ఉపన్యాస పోటీల నిర్వహణ

- విజేతలకు ప్రశంస పత్రాలు అందజేసిన ఎంఈఓ వెంకటేశం

ఎల్లారెడ్డి జనవరి 3 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ అసోసియేషన్ ఎల్లారెడ్డి మండల శాఖ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ భాషలో నైపుణ్యం పెంపొందించేందుకు గాను ఆయా పాఠశాలల విద్యార్థులకు ప్రతిభాపరీక్ష, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు ఎల్టా మండల బాధ్యులు వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఎల్టా ఒలంపియాడ్ ప్రశ్నాపత్రాన్ని ఎంఈఓ వెంకటేశం ఆవిష్కరించారు. ఒలింపియాడ్ పరిక్ష లో తెలుగు మీడియం లో అంశర మహావిన్ జడ్పీ గర్ల్స్ హై స్కూల్ ఎల్లారెడ్డి ప్రథమ స్థానం, తరుణి జడ్పీ హై స్కూల్ ఎల్లారెడ్డి, శివసాయి జడ్పీ హై స్కూల్ కల్యాణి, అభిరామ్ జడ్పీ హై స్కూల్ మాత్మాల్ తృతీయ స్థానం, అలాగే మోడల్, కస్తూరి బా స్కూల్ నుండి అశ్విని మోడల్ స్కూల్ ప్రథమ స్థానం, శ్రీజ మోడల్ స్కూల్ ద్వితీయ స్థానం సాధిం చారు. ఉపన్యాస పోటీల్లో జడ్పీ స్కూల్ విభాగంలో అంశార జడ్పీ గర్ల్స్ హై స్కూల్ ఎల్లారెడ్డి ప్రథమ స్థానం, ఈశ్వర్ జడ్పీ హై స్కూల్ కల్యాణి ద్వితీయ స్థానం, ప్రసన్న జడ్పీ హై స్కూల్ మచాపూర్ తృతీయ స్థానం సాధించారు. మోడల్, కస్తూరిబా స్కూల్ విభాగంలో సంహిత మోడల్ స్కూల్ ఎలారెడ్డి ప్రథమ స్థానం, అక్షర మోడల్ స్కూల్ ఎల్లారెడ్డి ద్వితీయ స్థానం సాదించినట్లు నిర్వాహకులు తెలిపారు. వీరికి ప్రశంస పత్రాలను ఎంఈఓ వెంకటేశం, ఎల్ రాజులు యం. ఎన్. ఓ, నరసింహా రావు హెడ్మాస్టర్ అడవి లింగాల్ పాఠశాల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సుమన్, కృష్ణ రెడ్డి, రవీందర్, సృజన్, రమేష్, మాధవి, అనిత, వనజ, భూమయ్య పాల్గొన్నారు.

చలో గజ్వేల్ -మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం

గజ్వేల్:03 జనవరి 2025 (ప్రజా కలం ప్రతినిధి)

ఈనెల ఐదవ తేదీన గజ్వేల్ లో జరగబోయే మాదిగ మాదిగ ఉప కులాల ఆత్మీయ సమ్మేళనం మాదిగలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మంద కృష్ణ నాయకత్వం లోనే మాదిగలకు మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలంలోని వివిధ గ్రామాలలో మాదిగ నాయకులను కలిసిన గజ్వేల్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకుడు కొమ్ము నవీన్ కుమార్ ములుగు మండల గ్రామాలలో ఊరు ఊరా తిరుగుతూ మాదిగల ఐక్యతే మాన లక్ష్యం అంటున్న కొమ్ము నవీన్ కుమార తో మేమూ సైతం అంటు ముందుకు వచ్చిన ములుగు మండల గ్రామాలు బండ మైలారం, కొత్తూరు, కొక్కొండ, సింగానగూడ, అచ్చయ్యపల్లి, లక్ష్మక్క పల్లి, నాగిరెడ్డిపల్లి, మామిడాల్, బహిలంపూర్, ప్రతి గ్రామంలో పది పది డప్పులతో ఈ ఆత్మీయ సమ్మేళనకు హాజరవుతామని అన్నారు. బస్వాపూర్ గ్రామంలో నవిన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మాదిగలు ఎమ్మార్పీఎస్ నాయకులు చెలిమెల శ్రీను, నాగరాజు, రవి, కనకరాజు, గడ్డం మహేశ్, అనంతరం వెంకటేష్, అనంతరం విష్ణు, జాంగిర్, అంజి, స్వామి, మహేందర్, ధనరాజ్, చిగురుపల్లు రాజు, పలుగొన్నారు

బీసీ రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

అడ్డగూడూర్/జనవరి 03(ప్రజా కలం ప్రతినిధి)

భారత దేశ స్త్రీ సమాజానికి నిరంతరం కృషి చేసిన దేశానికి తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శుక్రవారం నాడు 194 వ, జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండల కేంద్రంలో తెలంగాణ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సమ, సమాజం కోసం నిరంతరం పాటు పడిన గొప్ప వ్యక్తి సావిత్రి పూలే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల ఇంచార్జి పూజారి సైదులు బుర్రుఅనిల్ కుమార్ , గూడెపు పాండు, నాగులపల్లి బీరప్ప, సురేష్, దామోదర్, అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన పిఎసిఎస్ చైర్మన్- కొప్పుల నిరంజన్ రెడ్డి

అడ్డగూడూర్/జనవరి 03(ప్రజా కలం ప్రతినిధి)

ముఖ్యమంత్రి సహాయం నిధులు నిరుపేదలకు గొప్ప వరమని సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు అడ్డగూడూరు మండలంలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన ఒర్సు వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు మంజూరైన రూ, 60 వేల, రూపాయలు సిఎంఆర్ఎఫ్ చెక్కును మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల గోవర్ధన్ రెడ్డి, బూత్ అధ్యక్షుడు అంబటి భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బూషిపాక చెన్నయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓర్సు పురుషోత్తం, తునికేసి వెంకట్ రెడ్డి, గుడాల మాధవరెడ్డి, ముస్కు కృష్ణారెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, లోడంగి మల్లయ్య, బిసు యాదయ్య, అంబటిసోమయ్య, కాటి నవీన్ మాగి వెంకన్న, బుషిపాక రవి, ఓర్స్ కృష్ణ, నిమ్మన గోటి ప్రభు, మొర్రిమేకల కొండ య్య, ఓర్సు బుచ్చయ్య, ఓర్సు ఎల్లయ్య, శ్యామల సైదులు , చుక్క శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి.

గోపాల్ పెట్ మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయురాలకు సన్మానం.

నాగిరెడ్డిపేట్ జనవరి3ప్రజాకలం

నాగిరెడ్డిపేట్ మండలం గోపాల్ పెట్ లోని మోడల్ స్కూల్ లో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మహిళా ఉపాధ్యాయురాలకు శాలువలు కప్పి జ్ఞాపికలను అందించారు.అంతకు ముందు సావిత్రి బాయి చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుంటు వారు చేస్తున్న కృషిని అభినందించారు. ప్రతి ఇంటిలో పిల్లలకు మొదటి గురువు తల్లి మాత్రమే అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లయ్యపల్లి ఎంపీపీఎస్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు....

ఎల్లారెడ్డి జనవరి 3 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని మల్లయ్య పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుల విశ్వనాథం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఐదవ తరగతి చెందిన విద్యార్థిని బి. నవనీత సావిత్రిబాయి పూలే వేషధారణలో ఉండి విద్యార్థిని తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుల విశ్వనాథం మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించి వారి విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు.

చదువుకుంటున్న ప్రతి మహిళకు ఆదర్శం సావిత్రి బాయి పూలే

-పి వై ఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ

భూదాన్ పోచంపల్లి:
జనవరి 03,(ప్రజా కలం ప్రతినిధి)

ఈ దేశంలో మహిళలకు చదువుకునే హక్కు ఉందని చాటిచెప్పి ఎందరో మహిళలను విద్యావంతుల్ని చేసిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే అని ప్రగతిశీల యువజన సంఘం పి.వై.ఎల్. పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్భంగా పోచంపల్లి నారాయణగిరి మోడల్ స్కూల్లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ 1831 లో మహారాష్ట్ర లో జన్మించిన సావిత్రి బాయి పూలే ఈ దేశ మొదటి మహిళ టీచర్ గా ఎంతోమంది మహిళలను విద్యావంతులుగా మార్చిందని, భర్త మహాత్మా జ్యోతిరావు పూలే దగ్గర చదువు నేర్చుకొని, ఆడవాళ్ళు ఒంటింటికె పరిమితము కావాలనే సంప్రదాయాలను బద్దలు కొట్టి తను చదువుకొని బయటికి వచ్చి తనలాగే మిగతా ఆడవాళ్ళు కూడా చదవాలని టీచర్ అయ్యి, ఎందరో ఆడవాళ్ళని చైతన్యం చేసి వారికి చదువు నేర్పింది, చదువు చెప్పడానికి వెళ్తుంటే రోడ్డు మీద దారి కాసి ఆమెపై పేడ నీళ్లు చల్లినా , అవమానంతో కృంగి పోకుండా ధైర్యంగా ముందుకు వెళ్లిన గొప్ప మహిళ, కేవలం మహిళా విద్య గురించే కాక, ఆమె మానవ హక్కుల గురించి స్త్రీలను చైతన్యం చేసేందుకు 1852లో మహిళ సేవా మండల్ అనే మహిళ సంఘాన్ని స్థాపించిందని, వితంతు గర్భిణీలకు 1853లో ఒక గృహాన్ని ఏర్పాటు చేసి వారి బాగోగులు దగ్గరుండి చూసుకునేవారని, బ్రాహ్మణీయ, అగ్రవర్ణ దురహంకారపు నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ రద్దుకై 1873 సెప్టెంబర్ 23న తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే తో కలిసి సత్యశోధక్ సమాజ్ ప్రారంభించారని,పి.వై. ఎల్., పి.డి.ఎస్.యూ. ఇంకా కొన్ని ప్రజా సంఘాలు ఎన్నో ఏండ్లుగా జనవరి 3ని సావిత్రి బాయ్ పూలే గుర్తుగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించాలని కోరుతున్నా ఆమె కృషిని పట్టిచుకోలేదు, నిన్న తెలంగాణ ప్రభుత్వం జనవరి 3ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గామర్చినందుకుసంతోశిస్తున్నామని, అదే విదంగా దేశ వ్యాప్తంగా జనవరి 3ని మహిళా టీచర్స్ డే గా ప్రకటించాలని మేం డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, ఇంచార్జి ఇక్రముల్లా, సతీష్ అగర్వాల్, స్వప్న , పోతగల నర్సింహ, నరేష్, ప్రశాంత్, భాస్కర్, అరవింద్, అన్వర్, బాలు, కరుణాకర్, రాము మరియు స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

సెయింట్ విన్సెంట్ పల్లోటి హైస్కూల్లో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

అడ్డగూడూర్ జనవరి 3 (ప్రజా కలం ప్రతినిధి)

అడ్డగూడూరు మండలం లోని గోవిందపురం గ్రామంలో గల సెయింట్ విన్సెంట్ పల్లోటి హైస్కూల్ లో, సావిత్రి భాయిపూలే జన్మదినం సందర్భంగా, తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించడంతో, పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు కమ్మంపాటి సోమన్న మరియూ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ,పాఠశాల మహిళా ఉపాధ్యాయుల0దరినీ శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి రాణి, సిస్టర్ లాలీ, సిస్టర్ నిర్మలా, రోజారాని, బాలజ్యోతి, ఉమారాని, మానస, బి మౌనిక, స్నేహా, వై మౌనిక, దివ్య పాల్గొన్నారు.

యాదవులకు మంత్రి, చైర్మన్ పదవులు ఇవ్వాలి:జెకె శేఖర్ యాదవ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

అఖిల భారత యాదవ మహాసభ.. 2025 సం" క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల బాబురావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెకె శేఖర్ యాదవ్ మాట్లాడుతూ... యాదవులంతా ఐక్యంగా ఉండాలని రాజకీయ ఆర్థికంగా ఎదగాలని చెప్పారు. కొమురవెల్లి చైర్మన్ పదవి యాదవుల కేటాయించాలని, మంత్రి మండలిలో యాదవులకు మంత్రిగా అవకాశం కల్పించాలని, చైర్మన్ పదవులు యాదవులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాదవులు రాజకీయంగా ఆర్థికంగా ఎదిగేందుకు యాదవ కులస్తులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు సింహం యాదవ్, రాష్ట్ర సెక్రెటరీ మహిళ విభాగం రేణుక యాదవ్, .కృష్ణయాదవ్, గండిరాజు యాదవ్. సాధుయాదవ్, అనేక మంది యాదవ సోదరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

గొల్లపెల్లి జనవరి 03 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని మల్లన్నపేట జిల్లాపరిషత్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా జరిగాయి.మహిళ ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి,

కుల వివక్ష, పితృస్వామిక పీడలపై పోరాడిన వీరనారి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికి పోరాడిన సావిత్రిబాయి పూలే గారి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రి బాయి పూలే గారి ఆశయాల సాధనకు కృషి చేయాలని సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే గారు పునాది వేశారని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు జమున , మహిళా ఉపాధ్యాయురాలు విజయ , స్రవంతి లును ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయలు ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి కర్ణాకర్ రాజేశం రవీందర్ బాలచంద్రుడు శరత్ చందర్ చంద్రశేఖర్ కుమారస్వామి నందయ్య రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు

చౌళ్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

అడ్డగూడూర్/జనవరి 03(ప్రజా కలం ప్రతినిధి)

అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలోని చౌళ్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ప్రధానోపాధ్యాయులు పి. జానయ్య విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్యారంగంలో రాణిస్తున్న మహిళా ఉపాధ్యాయులందరికీ రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి. జానయ్య శుభాకాంక్షలు తెలియజేశారు.

సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరచాలి.

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు



భూదాన్ పోచంపల్లి :
జనవరి 03,(ప్రజా కలం ప్రతినిధి)

సావిత్రిబాయి పూలే జీవితాన్ని వారి ఆశ సాధన కోసం కృషి చేయాలి వారి జీవిత చరిత్రను పార్టీ పుస్తకంలో పొందుపరచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున పోచంపల్లి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే నేటి విద్యార్థులకు ఆదర్శనీయమని, ఆడపిల్లలకు చదువు కోసం మొట్టమొదటిసారి పాఠశాలను స్థాపించి వారికి విద్యను అందించిన గొప్ప సంఘసంస్కర్త, అనేక అవమానాలను ఎదుర్కొని, నాటి మూఢ చారాలకు వ్యతిరేకంగా మహిళలకు విద్యను అందించడమే ధ్యేయంగా పనిచేయడంలో అగ్రభాగాన నిలిచిన సావిత్రిబాయి పూలే, కృషి వల్లనే నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్నారని, చదువుల తల్లి అంటేనే సావిత్రిబాయి పూలే అని, నాడు సమాజంలో ఉన్న అనేక సాంప్రదాయాలను ఎదిరించి బాలికలకు విద్యను అందించడం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలేను నేటి యువత స్మరించుకోవాలని ఆమె ఆశలను సాధించాలని పిలుపునిచ్చారు. జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నతమైన శిబిరాలు ఎదగాలని, వారి జీవిత చరిత్రలో పొందుపరచాలని, సావిత్రిబాయి జయంతి యొక్క జయంతిని ప్రభుత్వం అధికారం గా నిర్వహించడంతోపాటు వారి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడానికి స్వాగతిస్తున్నామని వారి ఆశ సాధన కోసం నిరంతరం చేస్తున్నామని, వారి ఆశయాలను పురుడు పోసుకొని జిల్లాలో ఒక బలమైన విద్యార్థ ఉద్యమం నిర్వహించడం కోసం ఈ వేదికగా కాబోతుందని, వారి ఆసియా సాధన కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఎల్లప్పుడు పనిచేస్తుందని వారు అన్నారు....ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు మంచాల మధు, జిల్లా కమిటీలు శ్రీనివాస్ ,జగన్ నాయాక్, మండలం నాయకులు కార్తీక్,వికాస్,నవీన్ , కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సావిత్రిమాయికి పలు భాషలో అక్షర నివాళి

ముంబై, (ప్రజా కలం ప్రతినిధి)జనవరి 03: చదువుల తల్లి సావిత్రిమాయి పూలే జన్మదిన వేడుకలు శుక్రవారం ఉదయం ముంబై బైకళ్ళలోని మేఘ్రాజ్ సేథి మున్సిపల్ సెకండరీ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులు క్రాంతిజ్యోతి సావిత్రిమాయి జీవిత ఘట్టాలను విశేషాలను ఇంగ్లీష్, హింది, గుజరాతి, ఉర్దూ, మరాఠీ భాషల్లో ఉపన్యసించారు. అక్షర నివాళి అర్పించారు. ప్రముఖ అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఫారీద పటేల్ ఓ మహిళగా సావిత్రిమాయి భారతీయ విద్య రంగంలో చేసిన కృషి అంతఇంతా కాదని, ఆమె పోరాట ఫలితాల్ని నేటి వర్తమానంలో మహిళ లోకం అనుభవిస్తున్న వాటిని సవిస్తరంగా పిల్లలకు వివరించారు.

ఈ జయంతి కార్యక్రమంలో షీలా చౌవాన్, భాగ్యశ్రీ ఠాకూర్, నీదా చౌదరి, నేహ మేడం, మూలనివాసి మాలజీ తదిరత ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థుల తోనహా సావిత్రిమాయికి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమానికి పూనమ్ వడ్వి గారు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

మనుస్మృతి సంకెళ్ళపై విద్యతో దాడి చేసిన సావిత్రిమాయికి జెజెలు

మోర్తాడ్, (ప్రజా కలం ప్రతినిధి) జనవరి 03

భారత దేశంలో విద్య కేవలం అగ్రవర్ణాలకు పరిమితం చేసిన మనుస్మృతి పై దాడి చేసి, ఆధునిక విద్య వ్యవస్థను సామాన్య ప్రజల కోసం విశ్వవ్యాప్తం చేసిన నిజమైన విద్యావేత్త సావిత్రిమాయి పూలేకు అంబేడ్కరైట్లు చేతులెత్తి జేజేలు తెల్పారు. శుక్రవారం ఉదయం జిల్లా నిజామాబాద్ మోర్తాడ్ మండలంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆయన సతీమణి సావిత్రిమాయి 194వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నేడు తిరిగి ఎల్.పి.జీ పేరున, నూతన విద్యా విధానం పేరున బహుజను లను చదువు నుంచి దూరం చేసే కుట్రలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని దుయ్యబట్టారు. ఈ కుతంత్రాలను సావిత్రిమాయి పూలే పోరాట స్ఫూర్తితో అంబేడ్కర్ ఇచ్చిన ఉచిత నిర్బంధ విద్య విధానం కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు అంగుళి మాలజీ, దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లూరి రాజారం, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఉమేష్ మహారాజు, పాలెం అ.యు.సం అధ్యక్షులు మల్లూరి బాబురావు,మోర్తాడ్ వీడిసి అధ్యక్షులు జక్కం అశోక్,మోత్కు ముతెన్న, అవినాష్,మహేందర్,మామిడి గంగాధర్, ముత్తెన్న, బత్తుల నడ్పి గంగారం, మామిడి రవి, రాజు,రాజేశ్వర్, సంజయ్, కన్నయ్య, మోహిత్,తదితర్లు పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఐద్వా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షురాలు రావుల స్వాతి మాట్లాడుతూ... భారతీయ సామాజిక

వ్యవస్థలో స్త్రీలు ఇంటి నుండి బయటకు రాకుండా వంటగదికి మాత్రమే పరిమితం చేసిన రోజుల్లో ఆ వ్యవస్థను ఎదురించి తన భర్త మహాత్మ జ్యోతిభాపూలే సహకారంతో చదువు నేర్చుకొని భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలిగా నిలిచిందన్నారు. సామాజిక వ్యవస్థలో బాలికలకు చదువు నేర్పే క్రమంలో ఎన్నో అవమానలకు ఎదురు నిలబడి ఎంతో మంది మహిళల జీవితాల్లో అజ్ఞానాన్ని తొలగించి అక్షర వెలుగులు నింపిన మహనీయురాలు భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలేని కొనియాడారు. అలాంటి మహనీయురాలి వారసత్వాన్ని కొనసాగిస్తూ మహిళలపై జరుగుతున్న దాడులకు అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడాలని సమాజంలో పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన హక్కులు అవకాశాలు కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో %వీ%, సిమ్రాన్, మంజు, రాధా, కళ్యాణి, లావణ్య, స్వాతి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల గేటుని యధావిధిగా ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం

భూదాన్ పోచంపల్లి :జనవరి 03,(ప్రజా కలం ప్రతినిధి)

పోచంపల్లి పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాల యొక్క గేటును తొలగించి రహదారిలో కట్టడాలను నిర్మించాలని యధావిధిగా గేటు నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్ర రెడ్డి దుబ్బాక జగన్ మాట్లాడుతూ పోచంపల్లి పట్టణ కేంద్రంలో పాఠశాల నిర్మాణం చేసినప్పటి నుండి ఉన్న దారిని తీసేసి అక్కడ గోడ నిర్మాణం చేపట్టారని అన్నారు గత కొన్ని ఏళ్లుగా దారి ఉన్నటువంటి వద్ద గోడ నిర్మాణం చేపట్టారని దానివల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో కూడా గేటు నిర్మాణాన్ని యధావిధిగా కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ మరియు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించగా తాత్కాలికంగా పనులు నిలిపివేశారని పాఠశాలకు సెలవులు వచ్చిన సందర్భంలో తిరిగి గోడ నిర్మాణాన్ని పూర్తిగా నిర్మించాలని ఆవేదన వ్యక్తం చేశారు ఎమ్మెల్యే గారు పాఠశాల విషయంలో స్పందించి యధావిధిగా పాఠశాలకు గేటును ఏర్పాటు చేయాలని గతంలో గేటు నిజాయితీగా ఏర్పాటు చేయాలని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని డిఈఓ గారికి దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలేసారని అన్నారు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అంటున్నారు కానీ ప్రభుత్వ బడుల స్థలాలను కాపాడడంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వ పాఠశాల స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని పాఠశాలల యొక్క భూములను కాపాడాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, మంచాల మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లౌడియా రాజు, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఇమంది ఉదయ్‌ను పరామర్శించిన ఎంమ్మెల్సీ కోదండరాం

- ఇమంది కళ్యాణ్ కృష్ణకు నివాళులు..

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టియూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ ను వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కోదండరాం శుక్రవారం పరామర్శించారు. ఇటీవల హైదరాబాదులో మరణించిన కళ్యాణ్ కృష్ణ ఉదయ్ కుమార్ కు సోదరుడు. డిసెంబర్ 26వ తేదీ ఉదయం హఠాత్తుగా గుండెపోటు రావడంతో హైదరాబాదు వారాసిగూడలో కళ్యాణ్ కృష్ణ మరణించారు. ఈ నేపథ్యంలో ఆయన భౌతికకాయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంనకు తీసుకువచ్చి కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్సీ కోదండరాం కొత్తగూడెం పాత బస్ డిపో ఏరియాలో ఉన్న ఉదయ్ కుమార్ నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అన్నివేళలా తన సహాయ సహకారాలు కళ్యాణ్ కృష్ణ కుటుంబానికి ఉంటాయని అధైర్యపడవద్దని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కోదండరాం యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పొనుగోటి సంపత్, వల్లాల భరత్, సాక్షి టీవీ శివ, చందు, ఇమంది హరికృష్ణ, శివ సుమన్ వినయ్ సంపత్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకీ

అండగా ఉంటా

-మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి.

హైదరాబాద్, జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి):

ది జర్నలిస్ట్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ జూబ్లీహిల్స్ నూతన కార్యవర్గం శుక్రవారం మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డితో భేటీ అయింది. అనంతరం జరిగిన సమావేశంలో సొసైటీకి జరిగిన ఎన్నికలు, ఫలితాల పై ఆయన వివరాలు తెలుసుకున్నారు.

గతంలో హౌసింగ్ సొసైటీ కి రెండు పర్యాయాలు కార్యదర్శిగా పనిచేసిన కె. శ్రీనివాసరెడ్డి గారు తన అనుభవాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. సొసైటీ కార్యవర్గానికి పలు సూచనలు, సలహాలను అందించారు. కాలనీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నూతన కార్యవర్గ సభ్యులకు, సోసైటీ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ భేటీలో ది జర్నలిస్ట్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బ్రహ్మాండభేరి గోపరాజు, కార్యదర్శి మిక్కిలినేని రవీంద్ర బాబు, ట్రెజరర్ భీమగాని మహేశ్వర్ గౌడ్, కార్యవర్గ సభ్యులు డి.కమలాకరాచార్య తదితరులుపాల్గొన్నారు.

నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి :జనవరి 03,(ప్రజా కలం ప్రతినిధి)

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని 12 వార్డులోని అంగన్వాడి భవనం నారాయణగిరి లో త్రాగు నీరు శుద్ధి కేంద్రం ప్రారంభం సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ, మహిళా శక్తి సంఘాలకు ట్రాక్టర్ల పంపిణీ ఎన్నారై మయూరి రెడ్డి సహకారంతో ప్రభుత్వ పాఠశాలలకు 30 స్మార్ట్ టీవీల పంపిణీ ఉన్నతి పథకం కింద పాడి ఉత్పత్తుల శిక్షణ పొందిన 30 మంది యువతకు సర్టిఫికెట్ల ప్రధాన కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు .పట్టణ కేంద్రంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు .పలు సమస్యలపై వివిధ సంఘాల నాయకులు వినతి పత్రాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో డీఈవో సత్యనారాయణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎంపీడీవో భాస్కర్ ,ఇంచార్జ్ తహసిల్దార్ నాగేశ్వరరావు ,గ్రామీణ అభివృద్ధి సహాయ అధికారి శ్రీనివాస్ ,ఎంఈఓ ప్రభాకర్ ,నీరజ, కృష్ణమూర్తి ,పాల్గొన్నారు.

345 సర్వే నెంబర్ లో కౌన్సిలర్ కబ్జా?

- దర్జాగా విల్లాస్ నిర్మిస్తున్న ప్రజా ప్రతినిధి
- కబ్జా చేస్తే ప్రజలకు ఏం జవాబు చెప్తారని విమర్శలు
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు

80	Bowrampet	Government Lands	345	0.2500	ప్ర. భూమి/ప్రభుత్వ భూమి/ప్రభుత్వము	ప్ర.భూమి/ప్రభుత్వ భూమి /సర్కారి



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మ మండల పరిధిలోని భౌరంపేట్ గ్రామంలో స్థానిక కౌన్సిలర్ 345 సర్వే నెంబర్ లో 25 కుంటల ప్రభుత్వ భూమి ఉంది. దీనిని కబ్జా చేస్తూ విల్లాస్ నిర్మిస్తున్నారని స్థానికుల ఆరోపించారు. ప్రజా ప్రతినిధులే కబ్జాలకు పాల్పడితే ప్రజలకు ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నలు వెలువడుతున్నాయి. ఇది ఎక్కడ అనుకుంటే పొరపాటే అవుటర్ రింగ్ రోడ్డు లోవల ఉన్న శిఖర స్కూల్ వక్కన చోటుచేసుకుంది. ప్రజాప్రతినిధులే ప్రభుత్వ స్థలాలను అప్పనంగా దోచుకుంటే సామాన్యుల పరిస్థితి ఏంటని పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులకు కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ స్థలం వీరికి కనిపించడం లేదా లేక వీరు ప్రోత్సహించి కబ్జాలకు మద్దతు తెలుపుతున్నారా అనే సందేహాలు వస్తున్నాయి. ప్రభుత్వ స్థలాన్ని కాపాడాల్సిన అధికారులే తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జాదారులకు చెక్ పెట్టాలని స్థానికులతో పాటు పలువురు డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలం కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే కబ్జాలకు పాల్పడితే ఎవరికి చెప్పాలనే సందేహాలు ఎదురు పడుతున్నాయి. అట్టి స్థలాన్ని అధికారులు స్వాధీన పరుచుకొని ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని, లేదా ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలు ఉన్న వాటిని తుంగలో తొక్కి కబ్జాలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ప్రతి సమావేశంలో అధికారులకు చెబుతున్న, నేడు అందుకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అయినా వీటిపై ప్రత్యేకంగా పైఅధికారులు చొరవ తీసుకొని ఆ స్థలాన్ని స్వాధీన పరుచుకొని ప్రజా ఉపయోగ కోసం ఉపయోగించుకోవాలని స్థానికుల కోరుతున్నారు.

గర్భస్థ పిండంకు విజయవంతంగా గుండె చికిత్స

- రేయిన్ బో అసుపత్రి వైద్యుల విజయం - ప్రపంచంలోనే తొలిసారిగా వైద్యం..

హైదరాబాద్, జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి):

పిల్లలు,పెద్దలకు గుండె సమస్యతో బాధపడితే వైద్యం చేశారని విన్నాం.కానీ గర్భస్థ పిండంకు రేయిన్ బో వైద్యులు గుండె చికిత్స చేసిన చరిత్రలో నిలిచారు.

27 వారాల పిండంకు గుండె సంబంధ సమస్య రావడంతో ఆసుపత్రిలో చేరిన తల్లికి ఇటు అమ్మ కడుపులో ఉన్న పిండంకు వైద్యం అందించారు. బంజారా హిల్స్ రేయిన్ బో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ఈ వైద్యం అందించి ప్రాణాలు పోసారు. పిండం ఎదిగే క్రమంలో గుండె నుండి రక్తం లీక్

అవుతున్నట్లు గుర్తించిన వైద్యులు పెద్ద సూది, పెద్ద బెలూన్ ఉపయోగించి అల్ట్రాసౌండ్ ద్వారా తల్లి పొట్ట, గర్భాశయం ద్వారా పిండం గుండెలోకి సూది పంపారు.రక్తం లీక్ అయ్యే ప్రాంతంను కవాటం ద్వారా బెలూన్ కాథెటర్ పని చేసిందని వైద్యులు తెలిపారు.వైద్యం అందించే సమస్యంలో పిండంకు కూడా మత్తు ఇవ్వాల్సి వచ్చిందని వివరిణ ఇచ్చారు. తొలిసారిగా డివైజ్ ఉపయోగించి వైద్యం చేసి విజయవంతమైనట్లు పేర్కొన్నారు.ఈ నూతన వైద్య విధానంతో గుండె సమస్యలను పూర్తి స్థాయిలో నివారణ చేసేందుకు అవకాశం ఉందని వివరణ ఇచ్చారు.ఇక పై గుండె సమస్యలను గుర్తించి జన్మించడానికి ముందే వైద్యం అందించవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత, డాక్టర్ ఫణి భార్గవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజ మహోత్సవం

మల్కాజిగిరి,జనవరి03 (ప్రజా కలం ప్రతినిధి)

పురోహిత సార్వభౌమ, అధ్యాపక శిరోమణి ప్రొఫెసర్ మార్తి వెంకట్రామ శర్మ కు వారి శిష్యులచే స్థాపించబడిన ఎం.వి.ఆర్ గురుసేవ ట్రస్ట్ ద్వారా గురుపూజ మహోత్సవ కార్యక్రమాన్ని

మల్లాపూర్ లో వి ఎన్ ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి పురస్కార గ్రహీత విష్ణుభట్ల సుబ్రమణ్య శాస్త్రి,వ్యాస భారతి ప్రజ్ఞా భాస్కర ఆచార్య రాణి సదాశివమూర్తి,మని ద్రావిడ శాస్త్రి,వేద పండితులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారి శిష్యులు మాట్లాడుతూ గురువులకు సేవ చేసుకోవడం,వారిని సన్మానించి పూజ చేసుకోవడం దైవంతో సమానం అని,అలాంటి శిష్యులైన సుమారుగా వేయి మందికి పైగా స్మార్త విద్యని, ఆగమ విద్యని మాకు నేర్పడం జరిగింది.ఇలాంటి గురువు మాకు లభించడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని కొనియాడారు.గురువు ఆయురారోగ్యాలతో ఉండి మరె ఎంతో మందికి విద్యను నేర్పించాలని ఆ దైవాన్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఎం.వి.ఆర్ గురుసేవ ట్రస్ట్ నిర్వాహకులు శ్రీనివాసశర్మ, సంపత్ కుమార్ శర్మ,సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

శబరి యాత్రకు బయలుదేరిన రవి కుమార్ గురుస్వామి బృందం

మల్కాజిగిరి,జనవరి03, (ప్రజా కలం ప్రతినిధి)

భక్తుశ్రద్ధలతో మండల కాలాన్ని దీక్ష పూర్తి చేసుకుని, శుక్రవారం సీనియర్ విలేఖరి రవికుమార్ గురుస్వామి బృందం మల్కాజిగిరి నియోజకవర్గం,వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో గల ఆంజనేయ స్వామి ఆలయంలో ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలురిన వారిలో ఈనాడు విలేఖరి సుబ్బారావు,రాజ్ కుమార్,కుమార్ తో పాటు కన్నె స్వాములు తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి ఉదారి సత్యనారాయణ యాదవ్, కుమ్మరి రాజు, సీనియర్ రిపోర్టర్స్ సంగమేశ్వర్, మనోహర్,విశాల్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి సావిత్రి బాయి పూలే

మల్కాజిగిరి,జనవరి03, (ప్రజా కలం ప్రతినిధి) గౌతమ్ నగర్ డివిజన్ లోని సావిత్రి బాయి పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సావిత్రీబాయి ఫూలే జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని,రచయిత్రి. అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసి చేశారన్నారు.

కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి.స్త్రీ ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలకు పరిష్కారం చూపుతూ చదువు ఒక్కటే మార్గమని చెప్పారని తెలిపారు. దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలు లని, చదువు స్త్రీకి ఆయుధమని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి సావిత్రి భాయ్ ఫులే.అని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత యాదవ్, రావుల అంజయ్య,బద్దం పరశురామ్ రెడ్డి,రాము యాదవ్ ,బీ ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్నుల పండగా సీఎంఆర్ స్కూల్ 25ఏళ్ల వేడుక

హైదరాబాద్, జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి):

బోయినపల్లి మల్లారెడ్డి గార్డెన్ లో జరిగిన సీఎంఆర్ హై స్కూల్ 25వ వార్షికోత్సవ (అన్యూవల్ డే) కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యండమూరి వీరేంద్రనాథ్ హాజరయ్యారు. విద్యార్థి జీవితంలో పైకి రావడానికి ఇద్దరే కారణమన్న అయన, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే అన్నారు.పిల్లలు కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుతారు,అంతకన్నా దరిద్రమైన స్టేట్మెంట్ ఇంకోటి లేదన్నారు.విద్య ఏం కష్టం కాదని చెప్తే వాళ్ళు హ్యాపీగా చదువుతారు.తల్లి కొడుక్కి ప్రేమతో పెట్టుద్దో,విద్య కూడా అంతే ప్రేమతో పెడితేనే జీతం అవుతుంది,లేకపోతే పరీక్షల్లో వాంతి అయిపోతుందన్నారు. సీఎంఆర్ అంటే ఒక బ్రాండ్ అని మల్లారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో సీఎంఆర్ కాలేజీలు మల్లారెడ్డి కాలేజీలు 75 వేల మంది ఇంజనీరింగ్,నాలుగు మెడికల్ కాలేజ్ లు ప్రపంచంలో ఉన్న కోర్సులన్నీ మల్లారెడ్డి, సీఎంఆర్ గ్రూప్ లో ఉన్నాయని వివరించారు. అగ్రికల్చర్, ఎంబిబిఎస్, ఫార్మాసి, ఇంజనీరింగ్ ఇలా ఎన్నో కోర్స్ లు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన కళలు అహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఎస్ కె రెడ్డి, సి.హెచ్ నరసింహ రెడ్డి, మల్లారెడ్డి సిఎంఆర్ ఎడ్యుకేషన్ సొసైటీసి హెచ్ గోపాల్ రెడ్డి, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com